




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి మిస్ వరల్డ్ విజేతలకు సన్మానం చేస్తున్న రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ, శ్రీమతి విష్ణు దేవ్ వర్మ. పాల్గొన్న టూరిజం శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ -హైదరాబాద్,జూన్ 2 (వార్తాప్రభ) :


సంపుటి : 24 | సంచిక : 88 | ది.3-6-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# పర్యావరణాన్ని కాపాడుకుంటూనే స్థానికులకు న్యాయం

- జిరాయితీ, డి-పట్టా భూములపై హక్కులు కాపాడే ప్రయత్నం
- ఉప్పుటేరు డ్రయిన్‌కు అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు
- కొల్లేరులో సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్
- మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్న సీఎం



**అమరావతి, జూన్ 2 (వార్తాప్రభ) :** పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

**కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి..** ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

**జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్..** రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు.

# ఏడాదిన్నరలో తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

### -రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**హైదరాబాద్,జూన్ 2 (వార్తాప్రభ) :** భావితరాల అవసరాలకు అనుగుణంగా సుస్థిరాభివృద్దే లక్ష్యంగా జపాన్ లోని "కితాక్యూషూ సిటీ" స్ఫూర్తితో రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్ ను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. తెలంగాణ, కితాక్యూషూ నగరం మధ్య కుదిరిన పరస్పర సహకార ఒప్పందం ఇందుకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. సోమవారం టీహబ్ లో "ఫ్రం కితాక్యూషూ టూ తెలంగాణ: కేటలైసింగ్ సస్టైనబుల్ ఇండస్ట్రియల్ గ్రోత్ అనే అంశంపై సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "తెలంగాణ రైజింగ్ 2047" అనే లక్ష్యంతో అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా మార్చాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రానికి సుమారు రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్ లాంటి అనేక అంతర్జాతీయ స్థాయి కంపెనీలు హైదరాబాద్ లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జపాన్ కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టేలా ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన 50 మంది యువతకు జపాన్ లో ఉపాధి అవకాశాలు లభించాయని, మరింత మందికి దక్కేలా టాంకాం లాంటి ప్రభుత్వ సంస్థల ద్వారా జపనీస్ భాషను నేర్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో నెట్ జీరో లక్ష్యాలు, రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్, సర్క్యులర్ ఎకానమీ, క్లీన్ టెక్నాలజీస్, డిజిటల్ ఇన్నోవేషన్ తదితర అంశాల్లో కితాక్యూషూ నగరంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీని పర్యావరణహితంగా తీర్చి దిద్దేందుకు ఇండస్ట్రియల్ జోన్స్ ఏర్పాటు, జీరో వేస్ట్ డిజైన్, అత్యాధునిక వాటర్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. తెలంగాణ, కితాక్యూషూ నగరం మధ్య సత్సంబంధాలు మరింత పెరిగేలా హైదరాబాద్ నుంచి నేరుగా విమాన సర్వీసులను నడిపేందుకు గల సాధ్య సాధ్యాలపై అధ్యయనం చేయిస్తామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా జపాన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ, టీజీఐఐసీ ఎండీ ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, రాష్ట్ర ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ అవినాష్, సీఐఐ తెలంగాణ చైర్మన్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ విజయ అమలేశ్వరి దేవి సంబరాలు

### అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**పెడన,జూన్ 2 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం దావోజీ పాలెం గ్రామంలో గత 11 రోజులుగా ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ విజయ అమలేశ్వరీ దేవి సంబరాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజు భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. గ్రామం మొత్తం జనాలతో కిటకిటలాడింది. గ్రామస్తులతో పాటు బయట వారు కూడా అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము మాజీ మంత్రి పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు జడ్పిటిసి నగేష్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ ఇంకా అనేక మంది ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎస్ ఐ గంటా సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ 11 రోజులపాటు అంకెం శ్రీనివాసరావు సంబరాల వ్యవహారాలను పర్యవేక్షించారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో అగ్రపథాన నిలిపిన గొప్ప నాయకులు కేసీఆర్

### - ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్,జూన్ 2 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జంట సర్కిల్ కార్యాలయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ సమాజాన్ని ఏకం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని తనదైన దార్శనిక పాలనతో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెం.1గా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, ఈఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పోలీస్ కేసుల ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం - ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్



**గన్నవరం,జూన్ 2 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే అయిన ఈ సంవత్సర కాలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఒక్క అక్రమ కేసు కూడా పెట్టలేదని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తేల్చి చెప్పారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. ఆదివారం ఉదయం గన్నవరంలోని చెంచుల కాలనీలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు పంపిణీని యార్లగడ్డ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో అక్రమ కేసులు పెడుతున్నామంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని యార్లగడ్డ తీవ్రంగా ఖండించారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో సంవత్సరానికి ఎన్ని కేసులు పెట్టారో తాము అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సరకాలంలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయో పోలీస్ స్టేషన్ కి వెళ్లి విచారించి నిజాలు వెలికి తీయాలని మీడియా ని కోరారు. ఎన్నికల ప్రచారంలో అక్రమ కేసులు ఉండవంటూ తాను ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తన పని చేస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మల్లవల్లి పారిశ్రామిక వాడలో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నానని 427 పరిశ్రమలు త్వరలో ఏర్పాటు కానున్నాయని తెలిపారు. తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. రామవరప్పాడు నుంచి బాపులపాడు మండలం బొమ్ములూరు వరకు జాతీయ రహదారిపై పచ్చదనం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా అక్రమణకు గురైన గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నట్లు వివరించారు. రేషన్ దుకాణాల్లో సరుకులు


- 2లో


# లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం నూతన కార్యవర్గం ఎన్నిక

- లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం నూతన అధ్యక్షుడిగా చనమోలు నాగభూషణం







**మైలవరం,జూన్ 2 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎస్వీఎస్ హౌస్ నందు సోమవారం పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ (పి ఎం సి సి) ఎస్ వి ఎన్ నివృత్ రావు అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులుగా చనమోలు నాగభూషణం, సెక్రటరీ శీలం రామిరెడ్డి, ట్రెజరర్ గా చలువాది గుప్త హరీష్ కుమార్, జోన్ చైర్మన్ (జెడ్ సి) గా తిరుమల శెట్టి శ్రీధర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎన్ నివృత్ రావు మాట్లాడుతూ లైనిజమనేది ప్రపంచవ్యాప్తంగా ఉందని, లై నిజమంటే సేవ చేయటం అన్నారు. గతంలో మైలవరం లైన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు డయాలసిస్ కేంద్రం, వైకుంఠధామం, ఉచిత కంటి పరీక్షల శిబిరం వంటి పర్మినెంట్ ప్రాజెక్టులను ఏర్పాటు చేశామన్నారు. అలాంటి ప్రాజెక్టులు చిరస్థాయిగా గుర్తుండిపోతా యన్నారు. మైలవరం లైన్స్ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం ఆయన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అభినందించిన వారిలో పి ఎం సి సి ముల్పూరి ఉపేంద్ర, జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి, జోన్ చైర్మన్ జాస్తి వెంకటేశ్వరరావు , డాక్టర్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి,, లైన్స్ మెంబర్లు లేళ్ల ఏడుకొండలు, తాడేపల్లి వెంకటేశ్వరరావు , మేడసాని కిషోర్, పి రాజారెడ్డి, మద్దినేని శ్రీను,ఆలమూరు చంద్రశేఖర్, తదితరు లు ఉన్నారు.




# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము,

పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్ జిల్లా

## షార్ట్ టెండర్ కం- బహిరంగ వేలము ప్రకటన

Computer No.16763/2024 Dt.01.06.2025.

| వ.నెం. | వివరము |
|---|---|
| 1 | పెనుగంచిప్రోలు సర్వే నెం. 50,51 లో య. 18.00 య. 6.00 ల చొప్పున 3 బిట్లు కౌలు నిమిత్తం 2025-2026 సంవత్సరమునకు రూ.10,000/- చొప్పున ధరావత్తు, (6వ పర్యాయము) **బహిరంగ వేలము తేది.09.06.2025 మ.గం. 3.00 లనుండి..** |
| 3 | ది.01.07.2025 నుండి ది.31.03.2026 వరకు (9 నెలలు) మున్నేరు ఆవల దేవస్థానము కళ్యాణ మండపము ప్రాంగణములో గల 2 షెడ్లు, 4 ఏ.సి గదులు నిర్వహించుకొను లైసెన్సు హక్కునకు డిపాజిట్ రూ.3 లక్షలు (3వ పర్యాయము) **బహిరంగ వేలము తేది. 9.06.2025 మ. గం. 3.00 ల నుండి** |

మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ జంగాల శ్రీనివాసరావు
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

శ్రీ అమ్మవారి సేవలో
బిహెచ్.వి.యస్.యన్. కిషోర్ కుమార్
డిప్యూటీ కమీషనర్ మరియు కార్య నిర్వహణాధికారి


# రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించాలి

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించిన వెల్వడం గ్రామ ప్రజలు
- నిరసనకారులను అరెస్ట్ చేసిన పోలీసులు





**మైలవరం,జూన్ 2 (వార్తాప్రభ) :** మైలవరం నుంచి నూజివీడు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో వెల్వడం గ్రామ ప్రజలు సోమవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం మైలవరం నుంచి నూజివీడు వెళ్లే రోడ్డులో బీటి ని పూర్తిగా తొలగించి కొత్త రోడ్డు నిర్మించేందు కు గ్రావెల్ , కంకర్ , రబ్బీస్ పరిచారనీ, అయితే బీటి వేయకుండా సంబంధిత శాఖా అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారని అన్నారు. రోడ్డుపై కంకర్ మరియు రబ్బీస్ తేలటంతో ఈ రహదారిపై నిత్యం ప్రయాణించే వాహనాల వల్ల గాలిలోకి దుమ్ము ధూళి లేసి వాహనదారుల కళ్ళల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఈ దుమ్ము, ధూళి తో వెల్వడం గ్రామ ప్రజలు కాలుష్యంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి సమస్యను ఉన్నతాధికారు లు గాని, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకోవడం లేదన్నారు. నిరసన తెలిపేందుకు వచ్చిన తమపై పోలీసులు అరెస్టులకు దిగటం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. వందలాది మంది ప్రయాణించే రోడ్డు అస్తవ్యస్తంగా ఉంటే పట్టించుకోని అధికారులు ప్రజల పక్షాన ఆందోళన చేస్తున్న తమను అరెస్టులు చేయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అలాగే రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి 10 సంవత్సరాలు గడుస్తున్నా నష్టపరిహారం ఇవ్వకపోవడం దారుణ మన్నారు. వెల్వడం ఎస్సీ కాలనీ నుంచి గ్రామ ప్రధాన కూడలి వరకు 15 పైగా బెల్టు షాపులు ఉన్నాయని, వీటిపై మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరని అన్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు సమస్య పరిష్కరించాలని, బెల్టు షాపులు తొలగించేందుకు చొరవ చూపాలని కోరారు. లేనిపక్షంలో గురువారం రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతున్న సిపిఎం మండల కార్యదర్శి సుధాకర్ తో పాటు మరి కొంతమందిని స్థానిక ఎస్సై సుధాకర్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, సందీపాము ఇసాక్, గ్రామ శాఖ కార్యదర్శి ప్రత్తిపాటి నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెడనలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం - కమిషనర్‌పై మండిపడ్డ మున్సిపల్ ఛైర్పర్సన్ నాగకుమారి



**పెడన,జూన్ 2 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలో పారిశుధ్యం పరిస్థితిపై మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం నాగకుమారి సోమవారం ఉదయం పర్యటించి మున్సిపల్ కమిషనర్ పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు, చెత్త ధూపాలు అధికమవుతున్నాయని చూసిన ఆమె, కమిషనర్ నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా విమర్శించారు. "ప్రజల ఆరోగ్యం అనేది అత్యంత ప్రాధాన్య మైన అంశం. కానీ మున్సిపల్ యంత్రాంగం సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు," అని ఛైర్పర్సన్ అన్నారు. పారిశుధ్య కార్మికులు కూడా విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్‌కు ఇది తగదు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ కూడా తీవ్రంగా స్పందించారు. "మున్సిపల్ కమిషనర్ మినమేషాలు లెక్కిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు. పలుమార్లు విన్నవించినా స్పందన లేదు. ఇది ప్రజాప్రతినిధుల పరువు నాశనం చేసే స్థితికి దారితీస్తోంది," అని ఆయన మండిపడ్డారు.

## జూన్ 3న అంతర్వేది బీచ్‌లో విస్తృత స్థాయి యోగా కార్యక్రమం

- 3000 మందితో ప్రత్యేక యోగా శిబిరం
- ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం,జూన్ 2 (వార్తాప్రభ) :** జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో, యోగాంధ్ర క్యాంపైన్లో భాగంగా జూన్ 3 మంగళవారం రోజున ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సఖినేటిపల్లి మండలం,అంతర్వేది బీచ్‌లో వైభవంగా యోగా శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అంతర్వేదిలో యోగా శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టరు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 3000 మంది పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు,శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. యువత,విద్యార్థులు, మహిళలు,వృద్ధులు వంటి అన్ని వయస్సులవారిని లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమం రూపొందించామన్నారు .ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టరు పిలుపునిచ్చారు.

## జిల్లా స్థాయి పర్యావరణ పోటీలను విజయవంతం చేయండి

**కాకినాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ,ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన జిల్లా స్థాయి పర్యావరణ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జరుగనున్నాయి. "పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర" అనే g అంశంపై వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించబడతాయి. 4వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఎలాంటి నమోదు ఫీజు (ఎంట్రీ ఫీజు) లేదు. విద్యార్థులు నేరుగా వచ్చి పోటీల్లో పాల్గొనవచ్చు.పోటీల విజేతలకు జూన్ 5వ తేదీన జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు ఫారెస్టు రేంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ తెలిపారు.

## పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా మర్రి ప్రభాకర్



**పెనుగంచిప్రోలు,జూన్ 2 (వార్తాప్రభ) :** నందిగామ అసెంబ్లీ, పెనుగం చిప్రోలు మండలం, సుబ్బాయి గూడెంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు సెకండరీ గ్రేడ్ టీచర్ గా పనిచేయుచున్న మర్రి ప్రభాకర్ ని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ (పి.ఆర్.టి.యు ఎ. పి) నందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా నియ మించినట్లు, పి.ఆర్.టి.యు-ఎ.పి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్టా కృష్ణయ్య, ఎ యమ్ గిరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు. పి.ఆర్. టి.యు యూనియన్ నందు కార్యకర్తగా మొదలయిన మర్రి ప్రభాకర్ ప్రస్థానం మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, మండల ప్రధాన కార్యద ర్శిగా, మండల అధ్యక్షుడుగా,జిల్లా ఉపాధ్యక్షుడుగా, డి.పి.ఆర్.టి.యు నందు జిల్లా సి.పి.యస్ కన్వీనర్ గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడుగా ఎన్నిక కాబడి తనకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించారు. వారి యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా నియమించిన పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా మిట్టా కృష్ణయ్య, ఎ. యమ్.గిరిప్రసాద్ రెడ్డి లకు తన నియామకానికి సహకరించిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ గాదె. శ్రీనివాసులు నాయుడు,పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం. నారాయణరావు,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కరుణానిధి మూర్తి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆవుల. రాంబాబు,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.నవాబ్ జానీ, సోలా రాఘవ రాజు,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరి.రాజశేఖర్ తదితరులకు మర్రి ప్రభాకర్ ధన్యవాదములు తెలియజేశారు.

# అర్చకుడి పై దాడికి యత్నం



**పెడన,జూన్ 2 (వార్తాప్రభ) :** స్థానిక తోటములా సెంటర్లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకుని మరియు కమిటీ సభ్యులపై గంజాల సాయి అనే యువకుడు తన అనుచరులతో దాడికి యత్నించాడని స్థానికులు పేర్కొన్నారు. ఇటీవల హనుమజ్జయంతి వేడుకలలో భాగంగా ఆలయం వద్ద 29వ తేదీ గురువారం ప్రత్యేక హెూమాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించి భారీ అన్న సమారాధన చేశారు. అనంతరం శనివారం అర్ధరాత్రి గంజాల సాయి అనే యువకుడు పూటుగా మద్యం సేవించి ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆంజనేయస్వామి గుడి అర్చకులు ఇంటి మీదకి దాడికి ప్రయత్నించాడు. రాళ్లతో అర్చకుని ఇంటిపై తలుపుల మీద వేయడమే కాక అసభ్య పదజాలంతో అతని భార్యను తల్లిని కూతురిని దూషించాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే సమయానికి సాయి అక్కడ నుండి వెళ్లిపోయాడన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న సాయి ఆలయ కమిటీ సభ్యులను అర్చకులను ఆదివారం ఉదయం ఆలయం వద్దకు వచ్చి సాయంత్రం లోపు మీరు వాపసు తీసుకోకపోతే మీ సంగతి చూస్తానని బెదిరించారని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం సుమారు6 గంటల సమయంలో ఒక ఆవు దూడను తీసుకొచ్చి ఆలయానికి అడ్డంగా కట్టేయడంతో ఆలయంలో ధూపదీప నైవేద్యాలు స్వామి వారి దర్శించుకోవడానికి వచ్చిన మహిళలు భక్తులు తిరిగి వెళ్ళిపోయారు. దీంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. ఈ ఆలయం నిర్మించి సుమారు 25 సంవత్సరాల గడుస్తున్న ఎన్నడు ఇటువంటి సంఘటన జరగలేదని అక్కడి ప్రజలు చెబుతున్నారు. మండల పరిధిలో ఒక అమ్మవారి జాతర మహెూత్సవాలలో బందోబస్తు కి పోలీసు సిబ్బందిక వెళ్లడంతో స్టేషన్ లో ఉన్న ఒకే ఒక కానిస్టేబుల్ ఉండటంవల్ల అతనే ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ సాయి తన అనుచరులతో రగడ రగడ చేస్తూ చుట్టుపక్కల వాళ్లకు భయభ్రాంతులకు గురి అయ్యేలా ప్రవర్తిస్తూ ఉన్నాడని స్థానికులు వాపోయారు. దీంతో అతనిని వారించి స్టేషన్కు తరలించే ప్రయత్నంలో కానిస్టేబుల్ పై కూడా తిరగబడ్డాడని స్థానికులు తెలిపారు. అంతేగాక అసభ్య పదజాలంతో కానిస్టేబుల్ పై సాయి అతని అనుచరులు విరుచుకుపడ్డారని అన్నారు. ఎట్టకేలకు స్టేషన్కు తీసుకు వెళ్ళగా బందర్ రూరల్ సిఐ నాగేంద్రప్రసాద్ ఇరువురిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనుమానంతో సాయిని పరిశీలించగా అతని జేబులో కోడికత్తి దొరకటం గమనార్హం. కోడికత్తిని జేబులో పెట్టుకుని ఇటువంటి పనులు చేస్తున్న అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు. వెంటనే సాయిని కస్టడీకి తీసుకొని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్ఐ సత్యనారాయణ ను సిఐ ఆదేశించారు. నిత్యం భగవంతుడు సేవ చేసుకున్న అర్చకులపై దాడి చేయటం పెడన పురోహిత సంఘం తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇటువంటి వ్యక్తిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మంచిని తుంచి అవస్థలు పెంచిన కూటమి ప్రభుత్వం

- సొంతవారికి రేషన్ షాపులు కట్టబెట్టేందుకు కుట్ర పన్నిన కూటమి ప్రభుత్వం
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు మంచి చేయాలనే సదుద్దేశంతో ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మంచిని తుంచి కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అవస్థలు పెంచిందని మాజీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్,రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు.ఎండియు ఆపరేటర్ల పొట్టకొట్టి సొంత పార్టీ వారికి రేషన్ షాపులు కట్టబెట్టి పేదవారిని ఇబ్బందులపాలు చేసారని విమర్శించారు. పేద ప్రజలు గంటల తరబడి క్యూలైన్లలో రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత దగ్గర చేయాలనే లక్ష్యంతో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ వ్యవస్థను అమలు చేశారని ఆమె అన్నారు.ఎండియూ వాహనాల ద్వారా రేషన్ సరుకులు ఇంటిముందుకే రావడంతో రేషన్ షాపుల వద్ద నిలబడే అవస్థ తప్పిందని ప్రజలంతా ఎంతో సంతోషించే వారని అన్నారు. మంచి లక్ష్యంతో పెట్టిన విధానాన్ని రాజకీయ కక్షతో తొలగించడం కూటమి ప్రభుత్వానికి ఎంతవరకు సబబు అని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయడాన్ని కూడా ఈ కూటమి ప్రభుత్వం ఓర్వలేక ఎం డి యు వ్యవస్థ ను రద్దు చేసిందని ఆమె విమర్శించారు.దీనివల్ల కూలిపనులకు వెళ్లేవారు ఒక రోజు కూలిని నష్టపోతున్నారని, అదే విధంగా గిరిజన ప్రాంతాల ప్రజలు చాలా దూరం కష్టపడుతున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం చేసిన కక్షపూరిత దుశ్చర్య వల్ల ఎండియు ఆపరేటర్లు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతో సామాన్య ప్రజలను ఇక్కట్ల పాలు చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రభుత్వమే ఎం డి యు ఆపరేటర్ల కు ఉపాధి కల్పించే బాధ్యత వహించాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన మంచిపరులను కూడా స్వార్ధ ప్రయోజనాల కోసం పక్కన పెట్టడం సరికాదని హితవు పలికారు తక్షణమే ఎండియు వ్యవస్థను పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ విషయంలో ఎండియు ఆపరేటర్ల పక్షాన వైసిపి అండగా నిలుస్తుందని పేద ప్రజలకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమని ఆమె పేర్కొన్నారు.

## ప్రిన్సిపాల్ గా అంతోనమ్మ సేవలు అభినందనీయం : వీరమాచినేని సత్యప్రసాద్





**హనుమాన్ జంక్షన్, జూన్ 2 (వార్తాప్రభ) :** సేవకు ప్రతి రూపంగా నిలిచి 12సంత్సరాల పాటు అహర్నిశలు కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థినుల పురోభివృద్ధి కోసం కృషి చేసిన సిస్టర్ అంతోనమ్మ అభినందనీయురాలని స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ అన్నారు. సోమ వారం ఉదయం హనుమాన్ జంక్షన్ జె.ఎం.జె మహిళా కళాశాలలో గత 12 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ విశాఖపట్నం బదిలీ అయిన సిస్టర్ పోలవరపు అంతోనమ్మకు సోమవారం ఉదయం కళాశాల ఆవరణలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా సిస్టర్ ఆంతోనమ్మ ను ఘనంగా సన్మానించారు. ఆమె జె.ఎం.జె, కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు ,దాసరి బెనర్జీ , డాక్టర్ వీరమాచినేని స్రవంతి, డాక్టర్ గొర్రెపాటి అశోక్,మేడేపూడి రామమోహనరావు, వీరమాచినేని బుజ్జి, పోలవరపు సుశీలమ్మ, మరియరాజు, పార్వతి, ముత్యాల సువర్ణరాజు, గొట్టాపు వాసు కళాశాల స్టాఫ్ ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు స్వీకరించిన పెద్దిరాజు



**కాకినాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా షెడ్యూల్ కులాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా నూతనంగా నియమితులైన డి.పెద్దిరాజు సోమవారం కాకినాడ ప్రగతి భవన్ లో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతల స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ను పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.శ్రీశైలం ఈఓగా పని చేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా నిరమించింది.

## డాక్టర్ హరిప్రసాద్ ను సన్మానించిన తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్



**మైలవరం,జూన్ 2 (వార్తాప్రభ) :** వైద్య సేవలకు గుర్తింపుగా ఇటీవల ఎన్టీఆర్ జాతీయ అవార్డు పొందిన మహదేవ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ హరి ప్రసాద్ ని మైలవరం పట్టణ తెదేపా నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మాట్లాడుతూ స్థానిక మహదేవ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ హరిప్రసాద్ కి ఎన్టీఆర్ అవార్డు రావటం హర్ష నీయమన్నారు. రానున్న కాలంలోనూ మరెన్నో మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా నాయకులు, తెలుగు యువత పాల్గొన్నారు.

## కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆధ్వర్యంలోఆశాజ్యోతి లో వరల్డ్ మిల్క్ డే వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జూన్ 2 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో వరల్డ్ మిల్క్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రపంచ పాల దినోత్సవంను పురస్కరించుకొని సుమారు 100 మంది దివ్యాంగులకు పాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో పాలు ప్రధాన భూమిక పోషిసుందన్నారు. విజయా డెయిరీ రాష్ట్రంలోనే కాక దేశంలో నే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలశీతల కేంద్రం మేనేజర్ మాగంటి హరిబాబు, ఆశాజ్యోతి డైరెక్టర్ మారీదు మాధవీలత, వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి, విజయా డెయిరీ సూపర్వైజర్ లు బావిశెట్టి వేంకటేశ్వరరావు , చందు నెక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ని సెక్స్ వర్కర్స్ మరియు అక్రమ రవాణా భాదిత మహిళల హక్కులు కాపాడండి - విముక్తి డిమాండ్

**విజయవాడ, జూన్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రం లో వేశ్యావృత్తి లో మగ్గుతున్న షుమారు 1.33 లక్షల మంది వాణిజ్య లైంగిక బాధితుల (సెక్స్ వర్కర్స్), మరియు మానవ అక్రమ రవాణా భాదిత మహిళల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కృషి చేయాలనీ .. వారికి కమ్యూనిటి ఆధారిత పునరావాస కార్యక్రమాలు తోపాటు వారికి చట్ట ప్రకారం అందాల్సిన నష్ట పరిహారాలు, తో పాటు వివిధ సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర స్థాయి అక్రమరవాణా భాదిత మహిళలు మరియు వాణిజ్య లైంగిక బాధితుల సమాఖ్య "విముక్తి " రాష్ట్ర అధ్యక్షరాలు అపూర్వ రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. అంతర్జాతీయ వాణిజ్య లైంగిక బాధితుల (సెక్స్ వర్కర్స్) హక్కుల దినోత్సవం నేపథ్యంలో సోమవారం విజయవాడ రాణిగారి తోట లోని కమ్యూనిటి భవనం లో రాష్ట్ర స్థాయి అక్రమరవాణా భాదిత మహిళలు మరియు వాణిజ్య లైంగిక బాధితుల సమాఖ్య "విముక్తి "లీడర్ల సమావేశం జరిగింది. జూన్ 2 వ తేది 1975, బెల్జియంలో సెక్స్ వర్కర్స్ చేసిన ఉద్యమం ఫలితంగా - సెక్స్ వర్కర్లకు మరింత భద్రత, స్వయం ప్రతిపత్తి మరియు హక్కులను తీసుకువచ్చింది అందుకే ప్రపంచ వ్యాప్తంగా జూన్ 2 న అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం జరుపుకొంటున్నారు అపూర్వ మాట్లాడుతూ ....కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 2021%-%22 వార్షిక నివేదిక ప్రకారం, దేశంలో అత్యధికంగా వేశ్యావృత్తి లోని మహిళల సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ గా ఉంది. ఈ సంఖ్య ప్రకారం రాష్ట్రం లో 1.33 లక్షల మంది ఈ వృత్తిలో ఉన్నారు. దాదాపు 2.25 లక్షల మంది కుటుంబ సభ్యులు ఈ మహిళలపై ఆధారపడుతున్నారు. వీరు కాక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్ళే సెక్స్ వర్కర్స్ ను కలిపితే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ 2022 గణాంకాలు ప్రకారం, ఈ వృత్తిలో ఉన్న వారిలో 40 ఏళ్ల పైన వయస్సు కలిగి ఉన్నవారి సంఖ్య సుమారు 40,000 మంది మహిళలు,. ప్రత్యామ్నాయ జీవనోపాధి లేకపోవడం వల్ల వారు ఈ వృత్తిని వదలలేకపోతున్నారు. ముఖ్యంగా కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 35,000 మంది మహిళలు వేశ్యావృత్తి లో మగ్గుతుండగా వారిపై ఆధారపడి 64,000 మంది పైగా జీవించుచున్నారు. వీరిలో 14,400 మంది వృద్ధ మహిళలు కుడా ఉన్నారు. వీరంతా సమాజం లో కళంకం, చిన్న చూపు, ఒంటరితనంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పేదరికం, ప్రభుత్వ సంరక్షణ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. "2003 వ సంవత్సరంలో, అప్పటి, ఇప్పటి మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలకు ఎంతో మద్దతుగా నిలిచింది. వాస్తవానికి, తొలిసారిగా మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు రూపొందించిన విధానానికి సంబంధించిన జి.ఓ. నం.1, ను, మహిళా శిశు సంక్షేమ శాఖ తేది: 31.01.2003ను క్యాబినెట్ ఆమోదించింది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత నుంచి నేటికి ఏ ప్రభుత్వం ఈ జి.ఓ. గురించి పట్టించుకోవడం లేదు అని విముక్తి కార్యవర్గ సబ్యురాలు శాంతి ఆవేదన వ్యక్తం చేసారు. 2016 నుండి 2022 మధ్యకాలంలో



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2,460 మంది మానవ అక్రమ రవాణా బాధితులను రక్షించినట్టు జాతీయ నేరాల గణాంకాల శాక నివేదిక చెబుతోంది. కానీ వారిలో 90 శాతం మంది ఎటువంటి ప్రభుత్వ సేవలు పొందలేక పోయారు..ముఖ్యంగా జి.1/2003 (పునరావాసం), జీవో ఎంఎస్ నెంబర్.28/2012 (తాత్కాలిక సహాయం), జీవో నెంబర్143/2015 (బాధితులకు నష్టపరిహారం) వంటి జీవోలను సరైన తీరులో అమలు చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. జీవో నెంబర్ ఎంఎస్1/2003 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు, బాధితుల పునరావాసం, ఉపాధి, నివాసం, వైద్యం, విద్య, చట్టసహాయం వంటి సేవల సమృద్ధిగా ఉండే విధానాన్ని రూపొందించింది. అయితే ఈ విధానం నామమాత్రంగా మిగిలిపోయింది. సమాచార హక్కు చట్టం ద్వారా విముక్తి రాబట్టిన సమాచారం ప్రకారం, 2019 నుండి 2023 జూన్ వరకు రాష్ట్రంలో 2,737 మంది బాధితులు పునరావాస కేంద్రాల్లో ఉంచబడ్డారు %-% 2,265 మంది ఉజ్వల హెూంలలో, 447 మంది స్వధార్ హెూంలలో, 25 మంది ఎన్జీవో కేంద్రాల్లో ఉన్నారు. అందులో 692 మంది మాత్రమే పునరావాస సేవలు, హక్కుల కోసం దరఖాస్తు చేశారు. అందులో 592 మంది మాత్రమే సేవలు అందుకున్నారు. అంటే మొత్తం బాధితులలో కేవలం 22% మాత్రమే సేవలు పొందగలిగారు. బాధితులకు నష్టపరిహారం జారీపై తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. 2015లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఎంఎస్143 / 2015, 2018 ద్వారా నష్టపరిహార పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, 2016%-%2022 మధ్య 2,890 కేసులు నమోదయి నప్పటికీ కేవలం 5 దరఖాస్తులు మాత్రమే లీగల్ సర్వీసెస్ అథారిటీలకు అందాయి. ఇవన్నీ కృష్ణా జిల్లా మచిలీపట్నం నుండి మాత్రమే వచ్చాయి. రాష్ట్రం మొత్తం మీద ?12 కోట్లకు పైగా నష్టపరిహార నిధి ఉన్నప్పటికీ, మానవ రవాణా బాధితుల కోసం 20 లక్షల రూపాయల లోపు మాత్రమే ఉపయోగించారు. జీవో నెంబర్ 28 / 2012 తాత్కాలిక ఆర్థిక సహాయంపై పరిస్థితి ఈ జీవో ప్రకారం బాధితులకు తక్షణ అవసరాల కోసం ?20,000 మంజూరు చేయాలి. కానీ ఆర్టిఐ ప్రకారం 2,737 మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నప్పటికీ కేవలం 132 మందికి మాత్రమే ఈ సహాయం లభించింది %-% అంటే కేవలం 4% మందికి.... అధికారుల నిబంధనలు, బ్యాంక్ అకౌంట్ మొదలైన అడ్డంకుల వల్ల బాధితులు ఈ సహాయానికి నోచుకోలేకపోతున్నారు. కొన్ని జిల్లాల్లో 1%-%2 సంవత్సరాలు కూడా ఆలస్యం చేస్తున్నారు.

**విముక్తి డిమాండ్లు:** 1. షెల్టర్ హెూమ్ ఆధారిత పునరావాసం రద్దు చేసి " కమ్యూనిటీ ఆధారిత పునరావాసం" ని రూపొందించి దాని ద్వారా స్థానిక గ్రామ లేదా వార్డ్ సచివాలయాల ద్వారా లేదా పర్యవేక్షణ లో అక్రమ రవాణా బాధిత మహిళలకు అలగే వాణిజ్య లైంగిక బాధితులకు కు పునరావాసం చేపట్టాలి 2. జాతీయ మనవ హక్కుల సంఘం జారీ చేసిన సలహాలను (2020, 2021) రాష్ట్రం వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ జీవోలు 1,28,143 లను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. 4. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ , డి.ర్.డి.ఏ మరియు మెప్మా ద్వారా అక్రమ రవాణా బాధిత మహిళలు, సెక్స్ వర్కర్స్ తో కూడిన స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యామ్నాయ జీవనోపాదులు కోసం తక్కువ వడ్డీ తో రుణాలు అందించాలి. 5. తక్షణ పునరావాసం, నష్టపరిహారం, ఆరోగ్య, విద్య, ఉద్యోగ అవకాశాలను సమర్ధవంతంగా అమలు చేయాలి. 6. కమ్యూనిటి ఆధారిత పునరావాస విధానాన్ని అమలు చేయాలి 7. స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాల ద్వారా ప్రత్యామ్నాయ జీవనోపాధులు: అక్రమ రవాణా భాదితులు, సెక్స్ వర్కర్స్ని ను అధిక వడ్డీల అప్పుల భారం నుంచి తప్పించాలి. అందుకు గాను ప్రత్యామ్నాయ జీవనోపాధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. అలాగే వ్యక్తిగత గుర్తింపు కోసం కార్డులు ఇవ్వాలి. బ్యాంక్ ఖాతాలను ప్రారంభించి లేదా కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు బ్యాంక్స్ ద్వారా రుణాలు అందించాలి. ఆర్థిక భద్రత కల్పించాలి. 8. ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ద్వారా అన్ని జిల్లాల్లో మండల స్థాయిలో సి.బి. ఓ.లు ఏర్పాటు చేసి వాటి ద్వారా పొదుపు సంఘాల నిర్మాణం చేయాలి... అలాగే ఆ పొదుపు సంఘాలకు ప్రభుత్వం ద్వార రుణ సదుపాయం కల్పించి సెక్స్ వర్కర్స్ కు సూక్ష్మ క్రెడిట్ సౌకర్యం అందించాలి. 9. మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్సీ/ ఎస్టీ/ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ల కింద సెక్స్ వర్కర్స్ కు స్వయం ఉపాధి కోసం సబ్సిడీ ఋణ సౌకర్యాలు కల్పించి వారి జీవనోపాదులకు శిక్షణ అందించాలి. అలాగే ఉపాధి అవకాశాలను సౌకర్యవంతం చేస్తూ వారికి శిక్షణ, ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. 10. ప్రభుత్వ మద్దతుతో ప్రోగ్రాములు నిర్వహిస్తున్న ఎన్. జీ. ఓ. లో రక్షిత బాధితుల ఉద్యోగానికి 50% కేటాయింపు ఉండాలి.11. రక్షిత బాధితులకు ప్రత్యేక కేటగిరీలో నివాసం లేదా ఇంటి స్థలాలు అందించాలి.12. బాధితులను వారి కుటుంబాలతో మళ్లీ కలిపేందుకు ప్రభుత్వాలే బాధ్యత తీసుకోవాలి, ఈ ప్రయోజనానికి సంబంధించిన వ్యయాన్ని ప్రభుత్వాలే భరించాలి. బాధితురాలికి దుస్తులు, వైద్య, ఇతర ఖర్చులకు అవసరమైన నిధులు అందించాలి. మేము, విముక్తి (అక్రమ రవాణా బాధిత మహిళల సంఘం) ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళున్నాం. మేము చట్టబద్ధమైన మార్గాల్లో సమాజంలోని అతి బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. మా సమర్పణలను గౌరవంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, మంత్రులు, మరియు అధికారులను కోరారు.ఈ సమావేశంలో హెల్ప్ కార్యదర్శి నిమ్మరాజు రామమోహన్, ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ పాల్గొన్నారు

# ఉషులో వైష్ణవికి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్!!

- ఉషు కళ, క్రీడ, క్రమశిక్షణ
- నేషనల్ ఫైటర్ వైష్ణవికి ఉజ్వల భవిష్యత్తు
- కుంపులో దేశానికి సేవ అందించే ఫైటర్ గర్ల్
- మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్






**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ఉషు కళ, క్రీడ, క్రమశిక్షణ అని రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ కొనియాడారు. ఈ మేరకు సోమవారం రామగుండం రైల్వేస్టేషన్లో నేషనల్ ఉషూ ఫైటర్ వైష్ణవికి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...... ఈనెల 26వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని కేఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఉషు జాతీయస్థాయి పోటీలలో రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే అండ్ స్పోర్ట్స్ సంస్థకు చెందిన విద్యార్థిని కోడెం వైష్ణవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడం శుభ సూచకమని అన్నారు. నేషనల్ ఫైటర్ వైష్ణవికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కుంపులో దేశానికి సేవ అందించే ఫైటర్ గర్ల్ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కాబడి అవార్డులు, రివార్డులు, మెడల్స్ సాధిస్తుంది అని ఆశాభావం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, సురేష్, రాము, ఇస్రత్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి తలమానికం!!

- నల్ల బంగారం సిరులను పండించే సంస్థ
- వెలుగులు ప్రసాదించే భూగర్భ తార
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి తలమానికం అని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కొనియాడారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ హాజరై తెలంగాణ జ్యోతిని వెలిగించి రన్ ప్రారంభించారు. డప్పు వాయిద్యాలు, కళాకారుల ప్రదర్శనలతో జీఎం కార్యాలయం నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు అనంతరం చౌరస్తా నుండి తిరిగి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారి లలిత్ కుమార్ మాట్లాడుతూ....... నల్ల బంగారం సిరులను పండించే సంస్థ వెలుగులు ప్రసాదించే భూగర్భ తార అని తెలిపారు. ఎంతోమందికి జీవితాన్ని ప్రసాదించడమే కాకుండా ప్రజల మౌలిక వసతులను ఏర్పాటు చేస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కంపెనీగా ప్రజలందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నదని సంతోషం వ్యక్తం చేశారు. గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం సాయంత్రం అద్భుతమైన తినుబండారాలు, ఇతర అంశాలను క్లుప్తంగా వివరించే స్టాల్స్, చూపరులను ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కిరణ్ బాబు, వీరారెడ్డి, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన గురుకుల విద్యార్థిని



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, జే ఈ ఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన గురుకుల విద్యార్థిని తుంపురు శ్రావణిమండలం లోని గరీబ్ పేట గ్రామా నివాసి తుంపురు నాగేశ్వరరావు కుమార్తె తుంపురు శ్రావణి ఖమ్మం దానవాయిగూడెం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష ఫలితాలలో 51 మార్కులు తన సత్తా చాటింది . నిరుపేద కుటుంబంలో పుట్టిన కూతురు చదువులో ఇంత గొప్పగా రాణించడం పట్ల తమ తల్లిదండ్రులకు గ్రామంలోని పలువురు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు

# వైభవంగా భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ట





**మల్కాజ్ గిరి :జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ హనుమాన్ దేవస్థానం శ్రీ సాంగ సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కి దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కే.వెంకన్న పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రధాన అర్చకులతో వేదమంత్ర అర్చనలతో ఆహ్వానించారు. మల్కాజ్ గిరి లో పీఠాధీశ్వరులు, వేద పండితులు, మంత్రోచ్చరణలతో, వారి సువర్ణ కమలములచే జరుపబడిన 400 సంవత్సరాల పైబడిన పురాతన శ్రీ ఆంజనేయ స్వామి పునర్నిర్మాణ శ్రీ హనుమాన్ దేవస్థానం శ్రీ సాంగ సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం , కనుల పండుగగా ఆధ్యాత్మిక వాతావరణం కార్యక్రమామం లో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కే వెంకన్న, ఎగ్జిక్యూటివ్ అథారిటీ డోనర్స్ డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, మండల రాధా కృష్ణ యాదవ్,ఎడ్ల కనకయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్, జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , జె ఎ సి వెంకన్న,జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, అరుణ్ రావు, శేఖర్ గౌడ్, నవీన్ యాదవ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వినీత్ సందీప్ నిఖిల్ రెడ్డి, జనార్ధన్, మురళి,,అధిక సంఖ్యలో యువకులు మహిళలు భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 2 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహుదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జీవెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పండరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్ కార్యకర్తలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

# జర్నలిస్టు హక్కులకోసం రాజీలేని పోరాటం టీజేయుది- కప్పర ప్రసాదరావు

- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- రాష్ట్రం సిద్ధించిన జర్నలిస్టుల సమస్యలు తీరలే
- గతంలో లబ్ధి పొందిన జర్నలిస్టులే నేటికీ లబ్ధి పొందుతున్నారు



**కుత్బుల్లాపూర్ జూన్ 2 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు అన్నారు రాష్ట్రం సిద్ధించింది గానీ జర్నలిస్టుల సమస్యలు మాత్రం తీరలేదని గతంలో లబ్ధి పొందిన జర్నలిస్టులే నేటికీ లబ్ధి పొందుతున్నారని నష్టపోయిన జర్నలిస్టులు ఇంకా అలానే ఉన్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించాలని ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు తీరని కలగానే ఇళ్ల స్థలాల కోరిక మిగిలిందన్నారు. తెలంగాణ వస్తే జర్నలిస్టుల సమస్యలు తీరుతాయి అనుకొని ఉద్యమాల్లో ఉద్యోగాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన ఉద్యమ జర్నలిస్టులకు నేటికీ న్యాయం జరగలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం జర్నలిస్టులను తన ప్రచారానికి వాడుకొని మోసం చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయిన జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలి అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని అదేవిధంగా నేటి పాలకులు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు హెల్త్ కార్డులు ఉచిత విద్య లాంటి కోరికలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి వైస్ ప్రెసిడెంట్ ఆర్.పి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ చారి, పశుపతినాథ్, చంద్ర శేఖర్ గుప్తా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నగరాల సీతారామస్వామి అమ్మవార్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన యలమంచిలి కార్తీక్



**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజనా చౌదరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూటమి నేతలతో కలిసి చిట్టినగర్ లోని శ్రీ నగరాల సీతారామస్వామి ఆలయం, కొత్త అమ్మవారి గుళ్లలో సుజనా తనయుడు కార్తీక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుజనా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ మాజీ అధ్యక్షులు పోతిన భేసు కంటేశ్వరుడు, వైస్ ప్రెసిడెంట్, బెవర శ్రీనివాస్, కామాదుల నరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా డలాస్ లో బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ వేడుకలు.



**కూకట్ పల్లి, జూన్ 2(వార్తాప్రభ):** అమెరికా డలాస్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మరియు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ మరియు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు డలాస్ లోని బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులందరితో కలిసి పాల్గొని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంద్ర జ్యోతి తో మరియు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.

## నాలుగున్నర గ్రాముల బంగారు మంగళసూత్రాలు బహుకరణ



**పెనుగంచిప్రోలు, జూన్ 2( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ కృష్ణాజిల్లా మచిలీపట్నం రాజ రత్నాపురం కు చెందిన విజయలక్ష్మి నాలుగున్నర గ్రాముల బంగారు మంగళసూత్రాలు ఆలయ ఏఈఓ శ్రీ తిరుమలేశ్వర్రావు కు ఆదివారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు.

## తిరుపతమ్మ అమ్మ వారికి 3 గ్రాముల బంగారు బొట్టు బిళ్ళ విరాళం గా అందజేత

**పెనుగంచిప్రోలు, జూన్ 2( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కీ ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరం, చిట్టినగర్ వాస్తవ్యులు కె. శివశంకర్, లక్ష్మీ శ్రావణి దంపతులు రాళ్లతో తయారు చేయబడిన మూడు గ్రాముల 700 మిల్లీగ్రాముల బంగారు బొట్టు బిళ్ళ విరాళంగా ఆలయ ఏఈఓ, తిరుమలేశ్వర రావు కి ఆదివారం అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసారు.



# వార్తా ప్రభ హైదరాబాద్

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్జాల్ గూడ చౌరస్తాలో జాతీయ జెండాలు ఎగరవేసిన కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**మల్కాజ్ గిరి :జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ జాతిపిత, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కర్త, బాపు కెసిఆర్ కృషివల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా సూచనల మేరకు సోమవారం మిర్జాలగూడ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ ఉద్యమకారుడు బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు ఎగరవేశారు. అనంతరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేకులు కట్ చేశారు. అనంతరం మిర్జాలు కూడా చౌరస్తా నుండి మల్కాజ్గిరి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా తరలి వెళ్లినట్లు కార్పొరేటర్ మేకల సునీత రామయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్ తో పాటు టిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుస్తున్న తెలంగాణ!!

- సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన
- దేశానికి రోల్ మోడల్ రైసింగ్ తెలంగాణ
- రామగుండానికి రాజ్ ఠాకూర్ ఉండగా ఢోకా లేదు
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వంలో మెరుస్తున్న తెలంగాణను చూసి రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుండడం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దేశానికి రోల్ మోడల్ రైసింగ్ తెలంగాణ పాలసీ అని అన్నారు. రామగుండానికి రాజ్ ఠాకూర్ ఉండగా ప్రజలకు ఎలాంటి ఢోకా లేదు అని అభయం ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు అత్యంత పారదర్శకంగా పథకాలు అందిస్తామని అన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,**





**కీసర, నాగారం, జూన్,06:(వార్తా ప్రభ)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఎడిటోరియల్

## 'రెడ్ బుక్'ను లైట్ తీసుకున్నారా?

"రెడ్ బుక్"ను లైట్ తీసుకున్నాం.. అంటూ వైసీపీ నాయకుడు, మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో గుబులు రేపుతున్నాయి. రెడ్ బుక్ పేరుతో మంత్రి నారా లోకేష్.. ఎన్నికలకు ముందు చేసిన వ్యాఖ్యలు వైసీపీలో ఇప్పటికీ వినిపిస్తూనే ఉన్నాయి. ఎవరు అరెస్టు అయినా.. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారంటూ.. చాలా మంది వైసీపీ నాయకులు చెబుతున్నారు. కానీ, సజ్జల మాత్రం దీనిని తాము లైట్ తీసుకున్నందుకే.. ఇబ్బందులుపడుతున్నామన్నారు. అంటే.. పరోక్షంగా వైసీపీ అధికారంలో ఉండగా.. నారా లోకేష్ చేసిన హెచ్చరికలను తోసిపుచ్చి.. నాయకు లు చెలరేగిపోయారన్న విషయాన్ని సజ్జల అంగీకరించినట్టు అయింది. అయితే.. దీనికి కొందరు నాయకు లు తప్పుబడుతున్నారు. "దీనిని అందరికీ ఆపాదించడం సరికాదు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారో.. వారి పేర్లు చెప్పాలి. మేం ఎప్పుడూ హద్దులు మీరలేదు." అని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యానించినట్టు తెలిసింది. మరికొందరు నాయకులు కూడా.. సజ్జల చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. రెడ్ బుక్..రెడ్ బుక్ అని.. వ్యాఖ్యానించడం సరికాదని.. తప్పులు చేయొద్దని ఆనాడే.. ఎమ్మెల్యేలుగా తాము చెప్పామని.. ఈ ఒక్కసారి జాగ్రత్తగా వ్యవహరించాలని కూడా చెప్పామని.. కానీ, అధినేత తమ ను కనీసం దగ్గరకు రానివ్వలేదని తూర్పుకు చెందిన ఓ మాజీ మంత్రి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు వ్యాఖ్యానించినట్టు సమాచారం. మొత్తంగా సజ్జల చేసిన వ్యాఖ్యలపై పార్టీలోనే తిరుగుబాటు ఎదురవుతోంది. రెడ్ బుక్ పేరిట రాజకీయాలు చేసింది.. మనమేనని మరికొందరు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కంట్రోల చేయాల్సిన వారిని గాలికి వదిలేసి.. ఇప్పుడు అందరినీ దోషులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. అయితే.. సజ్జల మాత్రం.. ఇంతకు ఇంత అనుభ విస్తారని చెప్పారు. కానీ.. వైసీపీ నాయకులు దీనిని కూడా తప్పుబడుతున్నారు. కూటమి బలంగా ఉందని.. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రజలను మనవైపు తిప్పుకొనే వ్యూహాలకు పదును పెంచాలని వారు సూచిస్తున్నారు.

## వడ్లమూడి వారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, కాకొల్లు





**కనిగిరి జూన్ 1 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ ఎండి వడ్లమూడి నాగేంద్ర శ్రీమతి లక్ష్మీ శిరీష దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం తాడేపల్లి లోని వి.ఆర్ అపార్ట్మెంట్స్ లో నిర్వహించారు. ఈ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు పాల్గొని వడ్లమూడి నాగేంద్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వడ్లమూడి ని దారపనేని పట్టు వస్త్రంతో సత్కరించారు, కాకోల్లు నాగేశ్వరరావు మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ శ్రీ సీతారాముల చిత్రపటాన్ని బహుకరించారు. వడ్లమూడి హరికృష్ణ, నాగార్జున, అల్లు శ్రీనివాసులు, దుద్దుకూరి లక్ష్మణ్, కాకొల్లు బాబురావు, నంబూరి నరసింహారావు, బురగా వెంకటేశ్వర్లు, పర్వతనేని బద్రీనాథ్, మన్నం వెంకటస్వామి, కామిరెడ్డి లక్ష్మణ్, మాగంటి మాధవ, ఏనుగంటి వెంగళరావు, కొట్టే సాయి తదితరులు వడ్లమూడి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమ్మ ప్రేమ గొప్పది



దాచేది కనుపాపలా
అనిశము ఈ లోకంలో
మోసేది నవమాసాలు
తల్లి తన గర్భంలో
కళ్ళల్లో పెట్టుకుని
తన చేతితో పట్టుకుని
చూసుకునేది గొప్పగా
అమ్మ కదా! ప్రేమగా
గోరుముద్దలు పెట్టేది
ఆకలిమంటలు ఆర్పేది
మాతృమూర్తి జగతిలోన
త్యాగమూర్తి గుండెలోన

బిడ్డలకు ఆపద వస్తే
ఆకులా అల్లాడేది
ఒక్కింత జబ్బు చేస్తే
అమ్మ హైరానా పడేది
తల్లి ప్రేమ ఘనమైనది
సృష్టిలోనే తీయనిది
భగవంతుని వరమది
డబ్బులకది దొరకనిది

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580

## ఆకలిగా ఉన్నవారికి ఆహారం అందించటం మహత్కార్యం

**ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్**
**అన్న సంతర్పణ సమితి నాలుగో వార్షికోత్సవం వేడుకలు**





**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆకలిగా ఉన్నవారికి ఆహారం అందించడం ఎంతో మహత్కార్యమైనటువంటి విషయమని ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ స్పష్టం చేశారు. అన్నసంతర్పణ సమితి నాలుగవ వార్షికోత్సవ వేడుకలు వన్ టౌన్ లోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీలో, ట్రస్ట్ అధ్యక్షులు, వ్యవస్థాపక కార్యదర్శి గుండు దిలీప్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. స్రవంతి రాయి, ప్రముఖ కళాపోషకులు హజరత్తయ్య గుప్త, వంకదారు వాసుదేవరావు, గుడిపాటి కిషోర్ తదితరులు హాజరై మాట్లాడుతూపేదలకు, ఆకలిగా ఉన్నవారికి ఆకలి తీర్చటమే ధ్యేయంగా "అన్న సంతర్పణ సమితి ట్రస్ట్" ఏర్పాటు చేయడం జరిగిందని, ట్రస్ట్ ద్వారా పేదల ఆకలి తీరుస్తున్న ట్రస్ట్ సభ్యుల మానవత్వాన్ని కొనియాడారు. ట్రస్ట్ అధ్యక్షుడు గుండు దిలీప్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో అన్నార్తులను గుర్తించి వారి ఆకలి తీర్చాలన్న లక్ష్యం నుండి ట్రస్ట్ ఆవిర్భవించిందని తెలిపారు. కొద్దిమందితో ప్రారంభమై నేడు 220 మంది శాశ్వత సభ్యులు, 150 మంది వాలంటీర్లు ట్రస్టు ద్వారా అవసరమైన వారికి నిత్యం అన్నదానం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాశ్వత భవనం నిర్మాణం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దుర్గమ్మ గుడి వద్ద సత్రం తీసుకొని గుడికి వచ్చే భక్తులకు అన్నదానం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వార్షికోత్సవం సందర్భంగా వేసవి శిక్షణ తరగతులను నిర్వహించి శిక్షణలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తూనుగుంట్ల శ్రీధర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నం సాయి సునీత, ట్రస్ట్ కార్యదర్శి పి ఎస్ ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ పై అవగాహన పరుగు






**విజయవాడ పశ్చిమ జూన్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ రెటినోబ్లాస్టోమా అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడ లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల (ఎల్ వి పి ఈ ఐ) వారు ఆదివారం స్థానిక బి ఆర్ టి ఎస్ రోడ్డులో రెటినోబ్లాస్టోమా పైన అవగాహన కల్పించే " వైటథాన్ " పరుగు (రన్) కార్యక్రమం నిర్వహించారు. రెటినోబ్లాస్టోమా " వైటథాన్ " పరుగును సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు పరుచూరి జెండా ఊపి ప్రారంభించారు. రెటినోబ్లాస్టోమా " వైటథాన్ " ర్యాలీని కంటి క్యాన్సర్ తో బాధపడుతున్న పిల్లల జీవితాలను మెరుగుపరిచే దిశగా, వ్యాధిని ముందస్తుగా గుర్తించుటకు సరియైన అవగాహన కల్పించుటకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు పరుచూరి మాట్లాడుతూ ఈ అవగాహన ర్యాలీలో భాగస్తుని కావటం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు రెటినోబ్లాస్టోమా వ్యాధి పట్ల చక్కని అవగాహన పొందటమే కాక తోటి వారితో ఆవిషయం పంచుకుని రెటినోబ్లాస్టోమా వ్యాధిని ముందస్తుగా గుర్తించుటకు ప్రోత్సహించాలని అన్నారు. " వైటథాన్ " పరుగులో పాల్గొన్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల, కోడె వెంకటాద్రి చౌదరీ క్యాంపస్, విజయవాడ హెడ్ డాక్టర్ అనసూయ గంగూలీ మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యేకించి తల్లితండ్రులకు రెటినోబ్లాస్టోమా వ్యాధి లక్షణాలు గురించి తెలియచేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లల కంటి లోపల తెల్లని ప్రతిబింబం గుర్తించినట్లయితే వారు వెంటనే సరియైన నేత్ర వైద్యులను సంప్రదించాలి అన్నారు. రెటినోబ్లాస్టోమా అంటే ఒక కంటి క్యాన్సర్ వ్యాధి దీనిని ముందుగా గుర్తించటం మరియు చికిత్స అందించటం చాల ముఖ్యం. సరియైన సమయంలో స్పందిస్తే పిల్లల జీవితం, కన్నుమరియు దృషిని కాపాడవచ్చునని ఆమె ఈ" వైటథాన్ " ర్యాలీ (రన్) సందర్భంగా వివరించారు. పిల్లలలో వచ్చే రెటినోబ్లాస్టోమా వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించుటకు అవగాహన కల్పించుటకు మరియు వ్యాధి సోకిన పిల్లలకు చికిత్స అందించుటకు నిధుల సేకరణ లక్ష్యంగా ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల ఈ వైటథాన్ పరుగు ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఏడాది ఈ ర్యాలీలో సుమారు 450 మంది ఉత్సాహంగా పాల్గొని సమాజం పట్ల తమ బాధ్యతను ప్రదర్శించారు. ఈ" వైటథాన్ " ర్యాలీ ద్వారా సమీకరించిన నిధులను రెటినోబ్లాస్టోమా వ్యాధితో బాధపడుతున్న పేద పిల్లల చికిత్సకు మరియు భవిష్యత్తు పరిశోధనలకు వినియోగిస్తారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాల ఇప్పటివరకు 3000 కంటే ఎక్కువ రెటినోబ్లాస్టోమా చికిత్సలను ఉచితంగా అందించినది. ప్రతి సంవత్సరం 150-200 కొత్త రెటినోబ్లాస్టోమా కేసులకు చికిత్సలను అందిస్తున్నాది. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శాలలో చికిత్స పొందిన కేసులలో 90% పిల్లల ప్రాణాలు కాపాడగలిగి నప్పటికీ 45% కేసులలో మాత్రమే దృషిని కాపాడగలిగామని, మిగిలిన 55% మంది పిల్లలలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించటం వలన దృష్టిని కోల్పోయారని ఈ సందర్భంగా వైద్యులు తెలియచేసారు. రెటినోబ్లాస్టోమా అనేది 3 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలను ప్రభావితం చేసే అరుదైన క్యాన్సర్ వ్యాధి. పిల్లల కంటిలో తెల్లటి మెరుపు కనిపిస్తుంది. ఫ్లాష్ తో ఫోటో తీసినపుడు ఇది స్పష్టంగా కనిపిస్తుంది. కళ్ళు ఎర్రబారటం, కనురెప్పలు వాయటం వంటి వ్యాధి లక్షణాలు పిల్లలలో ముందస్తుగా గుర్తిస్తే చికిత్స ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని " వైటథాన్ " ర్యాలీ నిర్వాహకులు తెలిపారు. " వైటథాన్ " రన్ కు మంచి స్పందన లభించినదని, సమాజం, స్పాన్సర్లు అందించిన సహాయసహకారాలు మరియు వారి మద్దతు ఈ విజయానికి ప్రధాన కారణమని నిర్వాహకులు తెలిపారు.

## ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి షూలను అంధించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు




**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ నందు 33 మంది మహిళా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తూ రోడ్ల మీద నిలబడి ట్రాఫిక్ నియత్రణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర్ బాబు, స్త్రీ శక్తిని ప్రోత్సహించడానికి, ట్రాఫిక్ విభాగం లోని మహిళా సిబ్బందికి స్ఫూర్తిని అందించాలనే సదుద్దేశంతో వారి ఆలోచనల మేరకు, ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న 33 మంది మహిళా పోలీస్ సిబ్బందికి "స్పోర్ట్స్ షూ, మాస్కులు మరియు హ్యాండ్ గ్లౌస్లు లను అంధించారు. అదేవిధంగా ట్రాఫిక్ విధినిర్వహణ చేయు సమయంలో సరిఅయిన సమయంలో కొందరి వ్యక్తుల ప్రాణాలు కాపాడిన నలుగురు సిబ్బందికి ( నాల్గావ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒకటవ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ లకు) నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ అద్వర్యం లో ఒకటవ ట్రాఫిక్ డివిజన్ ఏ సి పి పి రామచంద్రరావు, ఈ కార్యకమమునకు సహకరించిన ఐదో ట్రాఫిక్ సి ఐ బాలమురలిక్రిష్ణ , తదితర ఇన్స్పెక్టర్స్, మహిళల తరుపున ఎస్ ఐ నాగదుర్గ , మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికతో ఘనమైన విజయం సాధ్యం

**కే బి ఎన్ కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్**
**డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాసు**





**విజయవాడ పశ్చిమ, జూన్ 2:(వార్తా ప్రభ ప్రతినిధి)**పటిష్టమైన ప్రణాళికతో చదివితే ఘనమైన విజయం తేలికగా సాధ్యమవుతుందని కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. కెబిఎన్ ఫైన్ జూనియర్ కళాశాల విద్యార్థి బి.దుర్గాశశి కిరణ్ జెఇఇ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో జాతీయస్థాయి ర్యాంకు సాధించిన సందర్భంగా సోమవారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ విస్తృతమైన అధ్యయనం, పట్టుదలతో పాటు లక్ష్యాన్ని చేరుకోవాలన్న తపన విద్యార్థులకు తప్పనిసరిగా ఉండాలన్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమ విద్యార్థి శశికిరణ్ ప్రతిభను గుర్తించి ఫీజు మినహాయింపు కలిగించినట్లు చెప్పారు. ఫైన్ కళాశాల ప్రిన్సిపాల్ టి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం నుంచే ఆన్ లైన్ టెస్ట్ ల ద్వారా సాధన చేయించినట్లు తెలిపారు. ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ కళాశాల అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. జెఇఇ ర్యాంకు సాధించిన శశికిరణ్ ను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నగరాల అన్న సత్రం కార్యాలయం ప్రారంభం





**విజయవాడ పశ్చిమ జూన్ 2 : (వార్తా ప్రభ ప్రతినిధి )** శ్రీశైలం దేవస్థానంలోని శ్రీ శైల క్షేత్ర భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల నగరాలు కులస్తుల నిత్య అన్నదాన వసతి సత్రం బ్రాంచ్ కార్యాలయం విజయవాడ వన్ టౌన్ కొత్తపేట లో ప్రారంభమైంది. తొలుత ఈ కార్యాలయాన్ని కమిటీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కొరగంజి జగన్నాథరావు పాత్రుడు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల పుణ్యక్షేత్రంలో నగరాలకు చక్కటి వసతి సౌకర్యం కలుగజేయాలనే లక్ష్యంతో తాము కమిటీని ఏర్పాటు చేసి శ్రీశైల పుణ్యక్షేత్రంలో సత్రం నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. శ్రీశైలం క్షేత్రం సత్రంలో వసతి సౌకర్యం కావలసినవారు తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. అలాగే వసతి సత్రం నిర్మాణానికి విరాళాలు ఇవ్వవలసిన దాతలు కూడా తమను సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే త్వరలో జరగనున్న చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ ఎన్నికల్లో తాము కూడా తమ ప్యానల్ తరఫున పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఒకవేళ నగరాల కులస్తులందరూ ఏకగ్రీవంగా కమిటీని ఏర్పాటు చేయదలిస్తే తాము కూడా సిద్ధమేనని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగరాల సంఘ ప్రముఖులు గుజ్జారి అమర్, పోతిన వర ప్రకాష్, కామందుల నరసింహారావు, మజ్జి ఈశ్వరరావు, ఏనుగుల అప్పారావు, రాంపిళ్ళ రవి, పొట్నూరి రాజా, మజ్జి శ్రీనివాసరావు, ముదిలి చక్రపాణి, కొరగంజి భాస్కరరావు, బాయన శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల ద్వారా ప్రజలకు చక్కగా నిత్యవసరాలు పంపిణీ

**45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య**



**విజయవాడ పశ్చిమ, జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రేషన్ డిపోల ద్వారా ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. ఆదివారం 45వ డివిజన్లోని బ్రహ్మయ్య నగర్ లోని రేషన్ డిపోలో ప్రజలకు లాంచనంగా నిత్యవసర సరుకులు మాధురి లావణ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురి లావణ్య మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే పరమావధిగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. గతంలో రేషన్ వాహనాలు ద్వారా రేషన్ పొందేందుకు ప్రజలు అష్ట కష్టాలు పడేవారని, అందుకే నేటి నుంచి రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ రేషన్ డిపోల ద్వారా ఒక క్రమ పద్ధతిలో ప్రజలకు చక్కగా నిత్యవసర సరుకులు లభిస్తాయని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఎల్. మల్లేశ్వరి, భాస్కర్, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## కాళే శ్వర రావు మార్కెట్ వద్ద ఎమ్మెల్యే సుజనాచౌదరి పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ, జూన్ 2 : (వార్తా ప్రభ ప్రతినిధి )** విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై .సుజనా చౌదరి పుట్టినరోజు వేడుకలు సోమవారం కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న గద్ద బొమ్మ సెంటర్లో ఘనంగా జరిగాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుజనా చౌదరి పుట్టిన రోజు వేడుకలు చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాళేశ్వరరావు మార్కెట్ లోని శ్రీ సత్యనారాయణ స్వామి కూరగాయల వర్తక సంఘం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ ప్రజల మనిషి అయిన ఎమ్మెల్యే సుజనాచౌదరి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా సుజనా చౌదరి పని చేస్తున్నారని ,ఆయన నాయకత్వంలో తాము పనిచేస్తున్నామని కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అప్పలనాయుడు, సెక్రెటరీ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 న పాతబస్తీలో ని విజయేశ్వర స్వామి దేవాలయం షాపులు బహిరంగ వేలం

**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ఉన్న శ్రీ విజయేశ్వర స్వామి వారి దేవస్థానం చెందిన 9 షాపులను అద్దెకిచ్చేందుకు ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో కే వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు దేవస్థాన కార్యాలయంలో పూర్తి వివరాలను పొందవలసినదిగా ఈవో విజ్ఞప్తి చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత శాఖ అధికారుల ఆదేశాలు మేరకు ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు.

# సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్ మారుస్తాం

● గేట్ వే ఆఫ్ అమరావతిగా బదరును మారుద్దాం ● క్రీడలు, వినోదంతో కన్నుల పండువగా ఉత్సవం ● రాష్ట్ర ప్రజలంతా పాల్గొని విజయవతం చేయాలి ● పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)**ఇది మన ఊరు.. మన పండుగ నినాదంతో మసులా బీచ్ ఫెస్ట్ 2025ని రాష్ట్ర ప్రజలంతా విజయవంతం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని విస్తరించడం లక్ష్యంగా మంగినపూడి బీచ్ వద్ద మసులా బీచ్ ఫెస్ట్ – 2025 నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ గంగాధర్ ఆధ్వర్యంలో మీడియాతో మాట్లాడారు. అనంతరం బీచ్ ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలంతా దిగ్విజయం చేయాలి. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఈవెంట్‌గా మారుస్తున్నాం. ఎమ్యూజ్ మెంట్, ఎంటర్ టైన్ మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్, బీచ్ కబడ్డీ, సీ కయాకింగ్ నిర్వహిస్తున్నాం. ఏపీలో తొలిసారిగా సీ కయాకింగ్ నిర్వహిస్తున్నాం. బీచ్ వాలీబాల్ ఏర్పాటు చేశాం. 2 వేల మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశాం. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరిస్తాం. వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటాం. 6వ తేదీ సాయంత్రం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. తెలుగు వారి రుచులు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఏడు జోన్లలో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నాం. మసులా బీచ్ ఫెస్ట్ 2025ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అధికారులు ముందుకు వెళ్తున్నారు. ప్రతి కార్యక్రమాన్ని కూడా లైవ్ టెలికాస్ట్ చేస్తున్నాం. సముద్ర స్నానాలకు వెళ్లే వారికి మెరైన్ అధికారులు సహకారం అందిస్తున్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించొచ్చు. రాష్ట్ర ప్రజలంతా




కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి.పర్యాటక కార్యక్రమంగా మాత్రమే కాకుండా.. సరికొత్త ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా బీచ్ ఫెస్టివల్ మార్చబోతున్నాం.

## వృద్ధులకు ,మానసిక వికలాంగులకు సేవ చేస్తున్న స్నేహాలయం



**మచిలీపట్నం జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)**స్నేహాలయం మచిలీపట్నం నగరం లోని పేదలకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు ఉచితంగా భోజనం, వైద్య సదుపాయాలు అందించి ఆశ్రయం కల్పిస్తుంది. గతంలో ఈ స్నేహాలయం ఆర్.సి.యం ఆసుపత్రి గా ప్రజలకు వైద్య సేవలు అందించి ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. ప్రస్తుతం ఇది స్నేహాలయంగా వృద్ధులకు , మానసిక వికలాంగులకు భోజనం సదుపాయం అందించి ప్రతిరోజు డాక్టర్ పర్యవేక్షణలో ఆరోగ్యాన్ని పరీక్షించి అవసరమైన మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నం ఆర్సిఎం కు చెందిన స్నేహాలయం నిధులు లేక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతుంది. ఈ నేపథ్యంలో స్నేహాలయం విషయం విలేకరుల దృష్టికి రాగా వారు జిల్లా కలెక్టర్ ను స్వయంగా కలసి పరిస్థితిని వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే అధికారులు పర్యవేక్షించవలసిందిగా కోరారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారి అవసరమైన మందులు తక్షణమే వృద్ధులకు, మానసిక వికలాంగులకు ఏర్పాటు చేశారు. కాగా ఈ స్నేహాలయం స్థితిని తెలుసుకున్న సబ్బిశెట్టి నవీన్ కుమార్ స్వయంగా 50 కేజీలు బాస్మతి బియ్యాన్ని స్నేహాలయానికి సహాయం చేశారు. తమ సంస్థ ద్వారా మన్ముందు అవసరమైన సహాయాన్ని తప్పనిసరిగా అందిస్తానని ఈ సందర్భంగా నవీన్ కుమార్ స్నేహాలయం సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు శేషుబాబు , రామకృష్ణ నందం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ,హిందూ సామ్రాజ్యాన్ని విస్తరణకు ఛత్రపతి శివాజీ, అహల్య భాయ్ చేసిన సాహసాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### హిందూ ధర్మ ప్రచార నాయకులు పిలుపు



**చెరుకుపల్లి మండలం జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూ సామ్రాజ్యాన్ని విస్తరణకు ఛత్రపతి శివాజీ ఎంతగానో పాటుపడ్డారని అలాగే వందలాది హిందూ దేవాలయాల నిర్మాణం కోసం పాటు పడిన అహల్య బాయ్ వోల్కర్ సాహసాలు గురించి వివరించి ప్రజల్లోకి హిందూ భావజాలాన్ని తీసుకెళ్లాలని హిందూ ధర్మ ప్రచారం ప్రతినిధులు పిలుపునిచ్చారు.బాపట్ల జిల్లా రేపల్లె సబ్ డివిజన్ రేపల్లె మండల సమావేశము మండల సమరసత కన్వీనర్ పేరం కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తులుగా జిల్లా దేవాలయాల ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ, జిల్లా పరియోజన ప్రముఖ పడమట వెంకటేశ్వరరావు, జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీ హేమ శంకర్, హాజరైయ్యారు.ఈ సందర్భంగా పడమట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెలలో చేయవలసిందిగా కార్యక్రమాల గురించి వివరిస్తూ ఐదవ తేదీ లోపు మండల సమావేశాలు రెండవ శనివారం సత్సంగము ఏకాదశి రోజుల్లో నగర సంకీర్తన పూర్ణమానికే సామూహిక హారతులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తొమ్మిదో తేదీన చత్రపతి శివాజీ పట్టాభిషేకం గురించి పలు కార్యక్రమానికి వివరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ చత్రపతి శివాజీ జీవితము గురించి ఆయన చేసిన యుద్ధాల గురించి ఆయన గెలుచుకున్న కోటల గురించి హిందూ సామ్రాజ్య విస్తరింప చేయటానికి చేసిన సేవలు గురించి చాలా చక్కగా వివరించారు. అనంతరము హేమ శంకర్ మాట్లాడుతూ అహల్య బాయ్ వోల్కర్ గురించి వివరిస్తూ 300 వ, జయంతి కార్యక్రమాన్ని ప్రతి పల్లెలో జరుపుకోవాలని ఆమె చేస యుద్ధాలలో చూపెట్టిన ధైర్యము అలాగే ఆమె పరిపాలనలో కొన్ని వందల ముఖ్య దేవాలయాల నిర్మించి తన వంతు కృషిగా సనాతన హిందూ ధర్మానికి పాటుపడుతూ ఆమె పరిపాలన సతీసహగమనం నిరోధిస్తూ పలు నిర్ణయాలు తీసుకున్నదాని వివరించారు. ఛత్రపతి శివాజీ, అహల్య బాయ్ వోల్కర్ ల ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

# టెక్నాలజీని అంది పుచ్చుకోవడంలో ఏ పి పోలీసులు ముందున్నారు

● ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఏ పి పోలీసులు నేరాలను నియంత్రణ చర్యలు చేపడుతున్నారు ● కార్పొరేట్ సంస్థలకు ధీటుగా సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ భవన నిర్మాణం జరిగింది. ● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ● సత్యనారాయణ పురం నూతన పోలీసుస్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర హోంశాఖామాత్యులు శ్రీమతి వి.అనిత

**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు టెక్నాలజీని అందిపుచ్చుకున్నారని, తద్వారా నేరాలు నియంత్రణ జరుగుతుందని రాష్ట్ర హోంమంత్రి తానేటి అనిత అన్నారు. ముత్యాలంపాడు స్ట్రీట్, జి.ఎస్.రాజు రోడ్ లో అత్యాదునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ భవనాన్ని సోమవారం రాష్ట్ర హోంశాఖా శ్రీమతి వంగలపూడి అనిత చేతులమీదుగా ప్రారంబించారు. ఈ పోలీసు స్టేషన్ లో అధికారుల రూమ్లు, సెంట్రీ, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ లతోపాటు సి.డి.ఆర్.అనాలసిస్, సైబర్ క్రైమ్, సి.సి.టి.ఎన్.ఎస్., ఎల్.హెచ్.ఏం.ఎస్ , ఫెసియల్ రికగ్నైజేషన్ కెమెరాలు, మొదలగు విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటితోపాటు, సిబ్బంది కోసం జిమ్, పిల్లల కోసం ప్రత్యేకమైన ప్లే రూమ్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర హోంశాఖా మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తా, నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) , ఎం.ఎల్.ఏ. బొండా ఉమా మహేశ్వర రావు , డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత , తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి , కృష్ణమూర్తి నాయుడు , ఎస్.వి.డి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత మాట్లాడుతూ..... సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది, టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ పోలీసులు ముందున్నారు, టెక్నాలజీ ద్వారా నేరాలకు ఏపిలో అడ్డుకట్ట వేస్తున్నాం. కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను ఇకపై నిర్మిస్తాం. హాట్ స్పాట్ లు ఎక్కువగా ఉన్న విజయవాడ లాంటి చోట పటిష్టమైన భద్రత అవసరం. ఎన్.టి.ఆర్.జిల్లా డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ప్రజల భాగస్వామ్యంతో నేరాలను అరికడుతున్నాం. పోలీసు స్టేషన్ కి ఫిర్యాదు దారులు వస్తె పరిసరాలు ప్రభావితం చేస్తాయి,పోలీసు స్టేషన్ లో జిమ్,యోగా రూమ్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం, నేరస్తులకు భయం కలిగేలా ఏపి పోలీసుల పనితీరు ఉంది, విజయవాడలో గంజాయ్, బ్లేడ్ బ్యాచ్ లకు పోలీసులు చెక్ పెట్టారు, నేరాల నియంత్రణకు టెక్నాలజీ ఎంతో ఉపయోపడుతుంది, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నారు, అది ఇన్విజిబుల్ పోలీసింగ్ తో సాధ్యం అవుతోంది, గంజాయ్ నిర్మూలనలో ఈగల్ టీమ్ పనితీరు బాగుంది, శాంతి,భద్రతలు రక్షించాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుంది,పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయి తెలియజేశారు. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ..... ఈ రోజు ఈ పోలీసు స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత కి , రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తా కి, ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని) కి, ఎం.ఎల్.ఏ. బొండా ఉమా మహేశ్వర రావు కి, డి.సి.పి.లకు హృధయపూర్వక నమసుమాంజలి అన్నారు.ఈ రోజు చాలా మంచి పోలీసు స్టేషన్ చేయాలనే ఉద్దేశంతో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ నిర్మించిన ఈ భవనాన్ని మంత్రి ప్రారంభించడం చాలా సంతోషం, ప్రభుత్వం పోలీసు ఎలా ఉండాలో నిర్దేశిస్తున్న వేల శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసు శాఖ ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ఒక పోలీసు స్టేషన్ లను మోడల్ పోలీసు స్టేషన్లు గా తీర్చిదిద్దాలనే కంకణం కట్టుకుని ఈ రోజు ఇక్కడ టెక్నాలజికల్ గా ముందుకు వెళుతూ ఎట్టి పరిస్థితులలో కూడా






నేరస్థుడు నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటల లోపే నేరస్థుడిని గుర్తించేలాగా ఉద్దేశంతో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పనిచేస్తుంది. మీ కందరికి తెలుసు వినూత్నంగా సురక్షా కమిటీ ల ఏర్పాటు, వేల సి.సి.కెమెరాల ఏర్పాటు, కార్యక్రమాలతో ప్రజలకు విశేష సేవలనిస్తున్నాము. ఈ విధంగా టెక్నాలాజికల్ గా దేశంలోనే అత్యున్నంగా ఎదగాలనే పోలీసు శాఖ కృషి చేస్తుంది. ఆ సందర్భంలో విజయవాడ నగరంలో ఎంధరో ధాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకుంటూ పోలీసు శాఖకు అన్నీ వేళల సహాయా సహకారాలు అంధిస్తున్నారు. వారంధరికి ధన్యవాధాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ... నగరంలో శాంతి భద్రత ల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు, డ్రోన్స్, పోలీస్ స్టేషన్ ఆధునీకరణకు సహరిస్తున్న దాతలకు ధన్యవాదాలు, హోం మినిస్టర్ అనిత ఆధ్వర్యంలో రాబోయే రెండు మూడు ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ మోడరన్ పోలీస్ స్టేషన్ అవుతుంది, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నేతృత్వంలో కార్పొరేట్ కార్యాలయానికి దీటుగా సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది,త్వరలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ విభాగం లో రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన జిల్లా గా తయారు అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో మా ఆర్ట్స్ రవికుమార్ (చంటి) మరియు "కేతినేని డిజిటల్స్" కేతినేని సరళ కలిసి "మా కేతినేని ఛారిటీ" పేరిట ఇకపై అన్ని సేవా కార్యక్రమాలను విజయవాడ పోలీసు శాఖ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే సదుద్దేశంతో నూతన పోలీసు స్టేషన్ కు ఒక ఎల్ ఈ డి స్క్రీన్ ను అంధించడంతోపాటు, అతి త్వరలో ప్రజలు వివిధ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చిన్నపిల్లలకు డ్రగ్స్, బెట్టింగ్, ఈవ్ టీజింగ్ వల్ల కలిగే హానులు, సైబర్ నేరాల ప్రభావం, ట్రాఫిక్ నియమాల గురించి వీడియోల రూపంలో అవగాహన కల్పించే విధంగా ఒక పెద్ద ఎల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసిన వాహనాన్ని అంధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంస్థ నిర్ణయాన్ని రాష్ట్ర హోంశాఖా మంత్రి శ్రీమతి వి.అనిత , పోలీసు అధికారులు అభినంధించారు.

## మౌలిక సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ కు వినతి.



**మచిలీపట్నం జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పోతేపల్లి ఆటోనగర్ లో పనులు నిర్వహిస్తున్న కార్మికులు కర్షకులు ఇటీవల వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు. ఆటోనగర్ జువెలరీ పార్క్ లో తమకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వర్కర్ల అసోసియేషన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి నడుం బిగించిన అసోసియేషన్ అధ్యక్షులు, నాగ వెంకట సురేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆటోనగర్లో నివసిస్తున్న కార్మికుల కు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిబ్బందితో కలిసి ప్రజా సమస్య పరిష్కార వేదిక మీకోసం లో సోమవారం కలెక్టర్ కు అర్జీ రూపంలో వినతి పత్రం అందించారు. త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వసతులు లేక ఆటోనగర్ ప్రజలు అనే ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే శాఖ వారు డబుల్ లైన్ వేసినందువల్ల వర్షాకాలం ఆటోనగర్లో నీరు పారే పరిస్థితి లేదని చెరువుల తలపిస్తుందని అర్జీలో తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ తమపై దయ ఉంచి వెంటనే తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పినేని రాఘవులు,జోగేంద్రరావు,సురేష్, జగదీష్,హుసేన్ , చింత రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్యా ని మర్యాద పూర్వకంగా కలిసిన పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ పాషా




**విజయవాడ పశ్చిమజూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పచ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా నూతనంగా భాద్యతలూ చేపట్టిన ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఇలాక్యా ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇలాక్యా ని ఆమె చాంబర్లో కలిసి పూల కుండి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, విజయవాడ సెంట్రల్ ఎమ్మారో వెంకట రామయ్య పాల్గొన్నారు.

# వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు




**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షపునీటి నిల్వలు రోడ్డు పైన ఉండకుండా చర్యలు తీసుకునేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ కృష్ణవేణి క్లాత్ మార్కెట్ ఔట్ఫాల్ డ్రైన్, ఆర్టీసీ రోడ్ వర్క్ షాప్ అన్న క్యాంటీన్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్



మాట్లాడుతూ రోడ్ల పైన నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకునే దిశగా అధికారులు పనిచేయాలన్నారు అవుట్ఫాల్ డ్రైన్లో,ఎటువంటి వ్యర్థాలున్నా త్వరితగతిని తొలగించాలని, డీసిల్టింగ్ ప్రక్రియను నిరంతరం చేస్తుండాలన్నారు. వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రజారోగ్యం ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ పరిష్కారం తమకు తెలిపేందుకు వెనకాడ రాదని వారిని సూచించారు. తదుపరి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోగల అన్న క్యాంటీన్ పరిశీలించారు అన్న క్యాంటీన్లో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ త్రాగునీటి సరఫరా వాడు నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండకుండా చూసుకోవాలని సమయానికి ఆహారం ప్రజలకు అందేటట్టు చూసుకోవాలని ఆహార ఇటువంటి లోపం ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఉండాలని అన్నారు.ఈ పర్యటనలు చూపించనియర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్ చంద్రబోస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 2 (వార్తప్రభ)**పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానము (శ్రీ ధనశైల సీతారామ స్వామి దేవస్థానం, (పెద్ద రామాలయం నందు) త్రయాహ్నిక ఏక కుండాత్మక శ్రీ భగవద్రామానుజ, శ్రీ శఠకోప, శ్రీ గోదా, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి సహిత శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి జీర్ణోద్ధరణ ప్రయుక్త నూతన శిలామయ్య ఆలయ యంత్ర విగ్రహ ధ్వజస్తంభ గర్భాలయ విమాన శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మానేపల్లి నాగ బ్రహ్మంగారు జగ్గయ్యపేట సామాజిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ కటారి హరిబాబు గారు

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 2 (వార్తప్రభ)** పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానము (శ్రీ ధనశైల సీతారామ స్వామి దేవస్థానం, పెద్ద రామాలయం నందు) త్రయాహ్నిక ఏక కుండాత్మక శ్రీ భగవద్రామానుజ, శ్రీ శఠకోప, శ్రీ గోదా, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి సహిత శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి జీర్ణోద్ధరణ ప్రయుక్త నూతన శిలామయ్య ఆలయ యంత్ర విగ్రహ ధ్వజస్తంభ గర్భాలయ విమాన శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ జెండా ఆవిష్కరణ.



**కూకట్ పల్లి,జూన్ 2(వార్తాప్రభ):**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్ జెండా ఆవిష్కరించారు. సోమవారం కూకట్ పల్లి లోనీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జెండా కార్యక్రమం అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు,ఎస్సైలు, కానిస్టేబుల్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్క కౌలు రైతుకు కౌలు కార్డు, రుణాలు ఇవ్వాలి.



**జగ్గయ్యపేట జూన్ 2 (వార్తప్రభ)**కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మనోహర్ కు కౌలు రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కౌలు రైతుకు కౌలు కార్డు ఇవ్వాలని, భూ యజమాని సంతకం తొలగించి గ్రామసభల ద్వారా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ క్రింద 20,000/ రూపాయలు ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలని, ఓసి కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వాలి వాస్తవ సాగుదారుల పేరు మీదే ఈ క్రాఫ్ట్ నమోదు చేయాలి. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలి. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ళ శేషు, వివి రాంప్రసాద్, కోటా కృష్ణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం

### ,మెడిసిటీ మెడికల్ కాలేజ్ సిఈఓ ప్రొఫెసర్ శివరామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు (అడ్వకేట్) గొట్టిపాటి శివరామకృష్ణ



**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనా రాయణ (సుజనా చౌదరి) కు కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం , మెడిసిటీ మెడికల్ కాలేజ్ సి.ఈ.ఓ ప్రొఫెసర్ శివరామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు అడ్వకేట్ గొట్టిపాటి శివరామకృష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సుజనా చౌదరి పది కాలాలపాటు ప్రజాసేవలో కొనసాగుతూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# జీవన నాణ్యతకు, శ్రేయస్సుకు సరళ యోగా

- రోజూ కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించండి
- విజయవంతంగా పారిశుద్ధ్య కార్మికుల థీమ్ యోగా
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)** మనసు, శరీర సంబంధాన్ని మెరుగ్గా అనుసంధానించి జీవన నాణ్యతకు, శ్రేయస్సుకు ఉపయోగపడే సరళ యోగా అభ్యసనానికి రోజులో తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని బీఆర్‌టీఎస్ యోగాస్ట్రీట్ నందు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, వివిధ శాఖల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఉదయం విధులకు ఉపక్రమించే ముందు వీలున్నంత సమయాన్ని యోగాకు కేటాయించాలని, దీనివల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరి ఉత్సాహంగా పనిచేసేందుకు వీలుంటుందన్నారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌లో చాలా సరళమైన ఆసనాలు ఉన్నాయని.. వీటిని చాలా తేలిగ్గా ప్రాక్టీస్ చేయొచ్చన్నారు. ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా సమాజంలోని ప్రతివర్గానికి యోగా విశిష్టతను వివరించి, ఆయా వర్గాల ప్రజలు జీవితాంతం యోగాసనాలను ఆచరించి ఆనందంగా జీవించేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని వివరించారు. యోగా చేయండి.. ఆరోగ్యంగా ఉండండి, యోగా చేయండి.. రుగ్మతలకు దూరంగా ఉండండి, భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప దివ్య ఔషధం.. అంటూ పారిశుద్ధ్య కార్మికులతో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్, కమిషనర్ పాల్గొని, యోగా ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామతేలిహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 02(వార్తాప్రభ):** నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఆయన స్థానిక నాయకులు సదస్సు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అందుకు కృతజ్ఞత గానే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షల మీదకే రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఐ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ నెల 4 న జరిగే వెన్నుపోటు కార్యక్రమం వాల్ పోస్టర్లు విడుదల



**రెడ్డిగూడెం జూన్ 2 : (వార్తాప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేదీన జరగే వెన్నుపోటు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడు పార్టీలు కలిసి కట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేశారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. దీనిపై ఈ నెల 4 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం గా పాటించి నిరసన తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి , రెడ్డిగూడెం మండలం వైస్ ఎంపీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శిలు చాట్ల రాబర్ట్ ,కుప్పిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి, రెడ్డిగూడెం సర్పంచ్ మల్లాది రాణి , మైలవరం నియోజకవర్గం రైతు విభాగంఅధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి , పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసే ప్రభాకర్ రెడ్డి , రెడ్డిగూడెం మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కలకొండ రామారావు , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పైడిమర్ల శ్రీనివాసరెడ్డి , మైలవరం నియోజకవర్గ ఎస్సీ నాయకులు చాట్ల ఆదియ్య , 11వ వార్డ్ మెంబర్ బత్తుల తిరుపతిరావు, చీపు చెన్నకేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న యలమంచిలి కార్తిక్



**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కనకదుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి తనయుడు యలమంచిలి కార్తిక్ దర్శించుకున్నారు. సోమవారం సుజనా చౌదరి జన్మదినోత్సవం కావడంతో అభిమానులు, కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నేతలు కోరిక మేరకు ఆయన విజయవాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , పైలా సురేష్, పచ్చి పులుసు వెంకట శివప్రసాద్, బెవర మురళి , దుబాయ్ శ్రీను,ఏలూరి సాయి శరత్, బొల్లేపల్లి కోటేశ్వరరావు ,భాను , అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పోలీసు సేవలు!!

● ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారం పోలీస్ కర్తవ్యం ● ఫిర్యాదుదారు పోలీస్ శాఖలో సాంకేతికతతో కేసుల పురోగతి ● ఫిర్యాదుదారు ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ● ఫిర్యాదుదారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** పారదర్శకంగా పోలీసు సేవలు అందిస్తూ ప్రజలకు పోలీస్ శాఖ పట్ల గౌరవం, నమ్మకం కలిగిస్తున్నామని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈమెరకు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసు శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందికి అధికారులకు ప్రశంసాపత్రాలు, షీల్డ్స్ అందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....పోలీస్ శాఖలో సాంకేతికతతో కేసుల పురోగతి వేగంగా కొనసాగుతున్నదని అన్నారు. ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారం పోలీస్ కర్తవ్యం అని తెలిపారు. ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి ఎన్టీపీసీ గణనీయమైన సహకారం!!

● పారిశ్రామిక పురోగతికి అత్యంత శక్తివంతమైన తోడ్పాటు ● రాష్ట్ర ఏర్పాటుకై అమరుల త్యాగాలు అమోఘం ● ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: జూన్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ అభివృద్ధికి ఎన్టీపీసీ గణనీయ మైన సహకారం అందిస్తున్నది అని ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత తెలిపారు. ఈ మేరకు సోమవా రం ఎన్టీపీసీలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గీతా లాపన చేశారు. అమరుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ..... పారిశ్రామిక పురోగతికి ఎన్టీపీసీ సంస్థ అత్యంత శక్తివంతమైన తోడ్పాటు ఇస్తుందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకై అమరుల త్యాగాలు అమోఘం అని ప్రశంసించారు. ఐక్యత, త్యాగం విలువలను బలోపేతం చేస్తూ తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బాబర్ సలీం పాషా, ఎన్టీపీసీ అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చౌదరి జన్మదినం సందర్భంగా నిర్మల హృదయ భవన్ పిల్లలకు నిత్యవసరాలు పంపిణీ.



**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పశ్చిమ లోని ఎన్డీఏకూటమి కార్పొరేటర్లు, మైలవరపు దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు మరుపిళ్ళ రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మైలవరపు కృష్ణ, బుల్లా విజయ్ కుమార్, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) రాఘవయ్య పార్క్ వద్దగల నిర్మల హృదయ భవన్ లో నిత్యవసర సరుకులను అందించారు. అనాథ పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి సుజనా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 250 కేజీల బియ్యం తో పాటు గోధుమపిండి, కందిపప్పు, సన్ ఫ్లవర్ ఆయిల్, బ్రెడ్ ప్యాకెట్లను అందించామని కార్పొరేటర్లు తెలిపారు. మదర్ తెరిసా ఆశయాలకి అనుగుణంగా సేవలు అందిస్తున్న నిర్మల్ హృదయ్ భవన్ లో సుజనా జన్మదినోత్సవ వేడుకలను జరుపుకోవడం సంతృప్తినిచ్చిందని కార్పొరేటర్లు తెలిపారు.

# పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా మర్రి ప్రభాకర్ నియామకం



**పెనుగంచిప్రోలు జూన్ 2 (వార్తప్రభ)** మండలం, సుబ్బాయిగూడెంలోని, మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల యందు, సెకండరీ గ్రేడ్ టీచర్ గా, పని చేస్తున్న మర్రి ప్రభాకర్ ని, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ (పి.ఆర్.టి.యు ఎ. పి) నందు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా, నియమించినట్లు, పి.ఆర్.టి.యు-ఎ.పి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్టా కృష్ణయ్య, ఎ యమ్ గిరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు. పి.ఆర్.టి.యు యూనియన్ నందు కార్యకర్తగా మొదలయిన మర్రి ప్రభాకర్ ప్రస్థానం,మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడుగా,జిల్లా ఉపాధ్యక్షుడుగా, డి.పి.ఆర్.టి.యు నందు జిల్లా సి.పి.యస్ కన్వీనర్ గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడుగా ఎన్నిక కాబడి, తనకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించారు. తన యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా, నియమించిన,పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిట్టా కృష్ణయ్య, ఎ. యమ్.గిరిప్రసాద్ రెడ్డి, తన నియామకానికి సహకరించిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు,పి.ఆర్.టి.యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం. నారాయణరావు,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కరుణానిధి మూర్తి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆవుల రాంబాబు,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, సోలా రాఘవరాజు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరి రాజశేఖర్ తదితరులకు,మర్రి ప్రభాకర్ ధన్యవాదములు తెలియజేశారు

# వృద్ధాశ్రమంలో సుజనా చౌదరి జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిభవానిపురం 42 వ డివిజన్ ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోని వృద్ధాశ్రమంలో సుజనా చౌదరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేశినేని శివనాద్ ( చిన్ని) యువసేన ఎండి నజీబ్, ఎస్ డి అలీ, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య , డివిజన్ ఇంచార్జ్ శివాజీ ముదిరాజ్ పాల్గొని పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం చీరలు, లుంగీలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు సయ్యద్ కరీముల్లా, అహ్మద్, జైనుద్దీన్, షబ్బీర్, కరిముల్లా, రంజాని, ఖాదర్, విగ్నేష్, మువ్వ విజయశ్రీ, బ్రహ్మారెడ్డి, మైనంపాటి రమేష్, పచ్చవ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో చౌక దుకాణం ప్రారంభం

పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రారంభించిన ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్





**విజయవాడ పశ్చిమ జూన్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అవినీతికి తావు లేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి సరుకులు దుర్వినియోగం కాకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డిపోల ద్వారా సరుకులను అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంహెచ్.బీ కాలనీలోని చౌక దుకాణాన్ని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దూండీ రాకేష్ మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారీ మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎం.డి.యు వాహనాల ద్వారా ప్రభుత్వంపై అధిక భారం పడుతుందని ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాత విధానంలోనే రేషన్ సరుకులను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఇకపై ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మళ్లీ సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ డిపోల వద్ద సరుకులను అందిస్తారని అన్నారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులను అందించే సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఎస్.ఓ పాపారావు, ఏ.ఎస్.ఓ చల్లా లక్ష్మీనారాయణ, యు.డి.సి.ఐ శివ, రేషన్ డీలర్ లీలా ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య ఎన్డీఏ కూటమి నేతలు బొల్లెపల్లి కోటేశ్వరరావు, పగడాల కృష్ణ,కొనికి కొండయ్య, మొరబోయిన రాంబాబు, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వల్లభనేని ప్రసన్న లక్ష్మి, విశ్వేశ్వరరావు, జ్ఞాన బాలన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 2 (వార్తాప్రభ) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత జాతీయ జెండాను ఆవిష్కరించి భారత మాత చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్, ఫిజికల్ ట్రైనర్ కిరణ్ సాగర్ ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**కూకట్ పల్లి జూన్2(వార్తాప్రభ)** కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం కూకట్ పల్లి జర్నలిస్ట్ లు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలమాల వేసి, కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జర్నలిస్టులు పరమేష్ గౌడ్, కె,నాగరాజు,బంటు ప్రవీణ్,రాజు యాదవ్,శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేసిన బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు మరియు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,

**కీసర, దమ్మాయిగూడ, జూన్, 02:(వార్తా ప్రభ)**

# ఐ.ఐ.టి అడ్వాన్స్ -2025 ఫలితాలలో విశ్వభారతి

● పూర్వవిద్యార్థికి ఆలిండియా 2వ ర్యాంక్..



**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** మే 18 న జరిగిన ఐ.ఐ.టి జెఇఇ అడ్వాన్స్ 2025 ఫలితాలలో గుడివాడ విశ్వభారతి పూర్వ విద్యార్థి పల్లా భరత్ చంద్ర ఒబిసి కేటగిరిలో ఆలిండియా 2వ ర్యాంక్, ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 21వ ర్యాంక్ తో సంచలన విజయం సాధించాడు. కె.ప్రణయ్ ఆలిండియా 23వ ర్యాంక్, కె.చెన్నకేశవ ఒ.బి.సి కేటగిరిలో 29వ ర్యాంక్, ఎస్.రోహిత ఆలిండియా 29 వ ర్యాంక్, బి. చాణుక్య ఆలిండియా 78వ ర్యాంక్, డి. బలరామ్ నాయుడు ఆలిండియా 98వ ర్యాంక్ తో స్ఫూర్తిదాయక విజయం సాధించారు. విశ్వభారతి విద్యార్థులు 100లోపు 7 జాతీయ స్థాయి ర్యాంక్లు సాధించగా 1000లోపు 29 మంది విద్యార్థులు ఆలిండియా ర్యాంక్లు సాధించటం విశేషం. అద్భుతమైన విజయాన్ని సాధించిన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, డైరెక్టర్ ఆర్. మంజుల లు అభినందించారు.

# ధనియాలపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

-కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు



**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** 30 వార్డు ధనియాల పేట కొత్త కాలనీలో వర్షం పడినప్పుడు కచ్చాయ్ డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షం నీరు ఇళ్లల్లోకి వెళుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకెళ్లగా మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కి సమస్యను పరిష్కరించమని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ బాబ్ కాట్ మిషన్ పంపించి కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు దగ్గరుండి డ్రైనేజ్ పనిని పర్యవేక్షణలో కచ్చాయ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో 30వ వార్డు ధనియాల పేట ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అయిన త్రాగునీరు డ్రైనేజీ, రోడ్లు విషయంలో గత 15 సంవత్సరాలుగా ఏ యొక్క అభివృద్ధికి నోచుకోకుండా నిరాధారణకు గురై ఉన్న వార్డు ఏదైనా ఉంది అంటే ధనియాల పేట దీన్ని పూర్తిస్థాయిలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గుర్తించి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి 3కోట్ల రూపాయలు సి.సి రోడ్లకి మరియు డ్రైనేజీలకి వార్డులో కేటాయించారు. దీనికి సంబంధించిన పనులు ఈ జూన్ నెలాఖరులో ప్రారంభం అవుతాయని తెలియజేశారు. ఇక నుండి గుడివాడ మున్సిపాలిటీకి వచ్చే ప్రతి గ్రాంట్ నిధులు లోని కొంత మొత్తాన్ని 30వ వార్డ్ ధనియాల పేట అభివృద్ధికి మంజూరు చేయాలని నాగరాజు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ నిర్వికల్పానంద భారతి స్వామి వారి ఆరాధన



**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** సోమవారం శ్రీశ్రీశ్రీ నిర్వికల్పానంద భారతి స్వామి వారి 21వ ఆరాధన సందర్భంగా స్థానిక శ్రీ ప్రణావాశ్రమంలో ఆశ్రం పీఠాధిపతి శ్రీ సైరానంద సరస్వతి వారి చేతుల మీదుగా నిర్వికల్పం నంద స్వామి వారి విగ్రహానికి అభిషేకాలు పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ రామదేని వేణుబాబు, నిర్వికల్పా నంద స్వామి వారి అన్న ప్రసాదం కార్యక్రమము రేలా శివప్రసాద్ సోదగం శ్రీనివాసు, ఆశ్రమం భక్తులు నల్లూరి శేషగిరిరావు, డిఆర్బీ ప్రసాద్, పేరం భాగం సాయి కుమార్, పురోహితులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను పున: ప్రారంభించిన కూటమి నాయకులు



**హనుమాన్ జంక్షన్, జూన్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని రేషన్ దుకాణాలను ఆదివారం ఉదయం జనసెన పార్టీ, తెలుగు దేశం పార్టీ నాయకులు పున: ప్రారంభించారు. గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలకు ఇకనుంచి రేషన్ దుకాణాలలోని నిత్యావసర సరకుల పంపిణీ జరుగుతుందని, గత జగన్ ప్రభుత్వంలో వ్యాన్ ద్వారా ఇంటివద్దకే సరుకుల పంపిణీ కార్యక్రమం సరిగ్గా జరగకపోగా రేషను బియ్యం అక్రమ తరలింపునకు ఆస్కారం ఏర్పడిందని, దీన్ని అరికట్టేందుకే చౌకధరల దుకాణాలు ద్వారా సరుకుల పంపిణీ పునః ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వీరమాచినేని సత్యప్రసాద్ ,దయాల రాజేశ్వరరావు ,అట్లూరి శ్రీనివాసరావు ,నూలు నరసింహారావు,చిన్నాల చిన్నా,వడ్డి నాగేశ్వరరావు , పరుచూరి సుజిని , తాడిశెట్టి శ్రీను, కర్రా ప్రసాద్ పోల్ , కడవకొల్లు నాగరాజు, రాజేష్ ,రేషన్ డీలర్లు పరుచూరి ఝాన్సీ లక్ష్మీ, రెడ్డి రఘు బాబు , దరావతు హరికృష్ణ పోలిమెట్ల శోభాలీల , గ్రామ రెవిన్యూ అధికారులు కూరెళ్ళ గాబ్రియేల్ ,గణేష్ పాల్గొన్నారు. రేషన్ షాపు పునప్రారంభం దృష్ట్యా కొత్తపల్లి లోని రేషన్ షాపు ను ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ షాప్ ను జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ప్రారంభించారు. బాపులపాడు లోని మూడు రేషన్ షాపులను వీరమాచినేని సత్యప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జిల్లా కలెక్టర్

● గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం.. ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించిన యోగా శిక్షకులు.. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, ప్రజలు..





**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు అనే ఇతివృత్తంతో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తదితరులు పాల్గొని ప్రజలతో పాటు యోగాసనాలు వేశారు. స్టేడియం వేదిక నుండి యోగా శిక్షకులు పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తుందన్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన అత్యంత పురాతనమైన యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతిరోజు కొద్దిపాటి సమయాన్ని కేటాయించి యోగాను మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చివరిగా, ఇటీవల ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నృత్య ప్రదర్శన ఇచ్చిన గుడివాడలోని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చిన్నారి గోపుశెట్టి సిరి వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవీ ఎన్టీఆర్ స్టేడియం కమిటి వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ ఆర్డిఓ జీ బాలసుబ్రమణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, లారీ, ఆటో డ్రైవర్లు, బ్యాంకర్లు, సహకార సంస్థల సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

● గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు

● మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో నాలుగో తేదీన 'వెన్నుపోటు దినం' నిరసనలు



**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఏడాది కాలంగా ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదనీ, కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఖండిస్తూ 'వెన్నుపోటు' దినం నిరసన కార్యక్రమం తలపెట్టామని గుడివాడ వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాల ప్రచార గోడపత్రికలను రాజేంద్రనగర్ లోని మాజీ మంత్రి కొడాలి నాని స్వగృహంలో గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి తదితర నాయకులు సోమవారం ఉదయం ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజలకు చేసిన మోసాన్ని ఎండగడుతూ ఈ నెల నాలుగో తేదీన రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పార్టీ అధినాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. నాలుగో తేదీ ఉదయం 10 గంటలకల్లా పార్టీ శ్రేణులు అందరూ ప్రభుత్వ హాస్పటల్ రోడ్డులో గల ఎన్జీవో హెూం వద్దకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. అక్కడ సమావేశమైన అనంతరం సమీపంలోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని నాయకులు తెలిపారు. అనారోగ్య కారణాలతో కొడాలి నాని అందుబాటులో లేకపోయినా ఆయన ఆదేశాల మేరకు గుడివాడలో పార్టీ కార్యక్రమాలను యధావిధిగా జరుగుతాయని నాయకులు తెలిపారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినం నిరసనలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కొడాలి నాని అభిమానులు, వైసీపీ శ్రేణులు అందరూ పాల్గొనాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తులిమిల్లి యాషయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ, రాష్ట్ర కార్యదర్శి షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, యూత్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చుండూరు శేఖర్, పార్టీ నాయకులు మామిల్ల ఎలీషా, గంటా సురేష్, గుదే రవి, షమ్మూ, పుల్లేటికుర్తి కృష్ణ, కరీముల్లా, రమణ కుమార్, అగస్త్యరాజు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6నుండి 11వ తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారీ దేవస్థానములో వార్షిక బ్రహ్మోత్సవములు



**గుడివాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద, జగన్నాథపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారీ దేవస్థానములో ది. 06-06-2025 శుక్రవారం నుండి ది. 11-06-2025 బుధవారం వరకు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయరు స్వామి వారి మంగళా శాసనములతో శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారముగ అత్యంత వైభవముగా జరుగునని కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశములో వేణుగోపాలరావు మాట్లాడుతూ 6వ తేదీ ఉదయం శ్రీ స్వామివారిని, అమ్మవార్లను పెండ్లికుమారుని, పెండ్లికుమార్తెను చేయుట. సాయంత్రం రక్షాబంధన, దీక్షాధారణ, మృత్యుంగ్రహణ, వైనితేయ శయ్యాధివాసనం 7వ తేదీ ఉదయం కుంభారాధన, ద్వారతోరణ పూజ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టా హోమము, యాగశాల ప్రవేశం, సాయంత్రం హోమ కార్యక్రమములు, బలిహరణ, బేరీతాళం పూజ 8వ తేది ఉదయం కుంభారాధన, లక్ష్మీనారాయణ యాగం, శ్రీ స్వామి వారికి 108 కలశములతో పంచామృత అభిషేకం, సాయంత్రం 6:00 గంటలకు శేషవాహనంపై శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి రాయబారోత్సవము 9వ తేది ఉదయం కుంభారాధన, సురర్శన హోమ కార్యక్రమం సాయంత్రం 6:00 గంటలకు యాగశాలలో హోమాది కార్యక్రమములు గం॥ 7:30 ని॥లకు దేవరులతో శ్రీ స్వామివారికి అంగరంగ వైభవోపేతంగా దివ్య తిరుకళ్యాణ మహోత్సవము 10వ తేది ఉదయం ప్రాయశ్చిత్త హోమములు బలిహరణ కార్యక్రమములు, సాయంత్రం 7:00 గంటలకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్కను గరుడ వాహనముపై తిరువీధి ఉత్సవము 11వ తేది ఉదయం కుంభారాధన, మహా పూర్ణాహుతి, బలిహరణ, వసంతోత్సవము, చక్రస్నానము, తీర్థప్రసాద గోష్టి, సాయంత్రం 6:00లకు శ్రీ పుష్పయాగం, ధ్వజ అవరోహణ, ద్వాదశారాధన, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవ, పండిత మహా ఆశీర్వాదం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కావున భక్తులు యావన్మంది విచ్చేసి బ్రహ్మోత్సవములు, నిత్యహోమములు, బలిహరణ, ఆరాధన తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగలరని వేణుగోపాలరావు ఆకాంక్షించారు.





ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా ని వన్ ఎర్త్ వన్ లైఫ్ (OE-OL) బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన చిత్రం

-విజయవాడ,జూన్ 2 (వార్తాప్రభ) :

# భేరి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్, జూన్ 2 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి చందానగర్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మరియు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ పోరాటంలో అమరులైన పోరాట యోధులకు నివాళులర్పిస్తూ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో బీసీల ఆత్మగౌరవం కోసం మరోక సామాజిక ఉద్యమం చేయాలని అన్నారు. సమాజంలో మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సమాన వాటా కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరికీ వెనుకబడిన కులాలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించాలనీ, అదే విధంగా విద్యా ఉద్యోగ రాజకీయ వ్యాపార రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ భేరి రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఒం గోరు శ్రీనివాస్ యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి బీసీ సంఘాల అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, మియాపూర్ బిసి సంఘం అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ బీసీ నాయకులు డాకయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం కిషోర్, మున్నూరు సంఘం వినోద్, మరియు బిసి మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఔషధ మొక్కలపై అవగాహన కల్పిద్దాం

● ప్రతి ఇంటికీ ఆరోగ్య ఫలాలు అందించడంలో సమష్టిగా కృషిచేద్దాం

● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** ఔషధ మొక్కల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మిద్దె తోటల్లో ఔషధ మొక్కలు పెంచేలా ప్రోత్సహించాలని.. ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వన్ ఎర్త్-వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ (గ్రూప్) సహకారంతో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ధన్వంతరి వనాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. అక్కల కర్ర, నల్ల ఉమ్మెత్త, నేపాలం, చిత్రమూలం, తాని తదితర ఔషధ గుణాలు కలిగిన 40 రకాల ఔషధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వయంగా మొక్కనాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా జీవించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సేంద్రియ పద్ధతిలో పంటలను పండించేలా ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడే ఔషధ మొక్కలపైనా అవగాహన కల్పించి, ఇంట్లోనే పెంచుకునేలా ప్రోత్సహించడంలో సమష్టి కృషి అవసరమన్నారు. మిద్దె తోటల పెంపకాన్ని ఓ ఉద్యమంలా తీసుకెళ్లేందుకు వన్ ఎర్త్ - వన్ లైఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో వన్ ఎర్త్-వన్ లైఫ్ ప్రతినిధులు ఏలూరి లీలా కుమారి, మద్దిరాల కమలాకర్, విజయకుమార్ వెలగ, పాలడుగు సురేష్ తదితరులతో పాటు పీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు సన్మానం



**పెడన,జూన్ 2 (వార్తాప్రభ) :** దావోజీ పాలెంలో డప్పు కళాకారులను సన్మానించారు. అంకెం మురళీధర్ ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సత్కరించారు. గ్రామంలో 11 రోజులపాటు జరిగిన శ్రీ విజయ అమలేశ్వరి దేవి సంబరాలలో డప్పు కళాకారులు ప్రముఖ పాత్ర పోషించారు. వీరి కష్టాన్ని గుర్తించిన మురళీధర్ శాలువాలతో సత్కరించారు.

# 60 కోట్ల ఉపాధి హామీ బకాయిలు వేతనాలు తక్షణమే విడుదల చేయాలి: కలెక్టరు కార్యాలయం వద్ద నిరసన



**అమలాపురం,జూన్ 2 (వార్తాప్రభ) :** ఉపాధి హామీ పథకం బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని రూ.60 కోట్లు నిధులు తక్షణం విడుదల చేయాలని డిమాండు చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది వ్యవసాయ కార్మికులు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 7వారాల నుండి ఉపాధి కూలీలు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదని దీంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉపాధి బకాయిలు రూ.60 కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండు చేశారు. ఉపాధి కార్మికులకు పనిదినాలు 200రోజులు పెంచాలని,కూలి రేట్లు రూ.600పెంచాలని,ఫే స్లిప్ గతంలో ఇచ్చే విధానంగా ఇప్పుడు కూడ ఇవ్వాలని,కూలీలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ రూ.5లక్షల బీమా ఇవ్వాలని డిమాండు చేశారు.మెడీ కిట్లు, టెంట్లు గునపం, పారా లాంటి పని ముట్లు అందించాలని డిమాండు చేసారు రెండు పూటలా మస్టార్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మే 31న సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాకి రావడం జరిగిందని ఉపాధి కూలీలతో ప్రచారం నిమిత్తం ముచ్చట్లు ఆడడం జరిగిందని కానీ వారి సమస్యను పట్టించుకోలేదని వేతన బకాయిలు ఇప్పించాలని ఇప్పిస్తామని కూడా చంద్రబాబు నాయుడుకి స్పృహ లేదని కనీసం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు ఇస్తానని హామీ ఇచ్చారని ఆ పథకాలు ఏమీ మాకు అవసరం లేదు మేము చేసిన పనికి కనీసం డబ్బులు అయినా ఇప్పించండి అని ధర్నాలో పాల్గొన్న మహిళా కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి డబ్బులైన ఇప్పించండి తిండైనా పెట్టండని పెద్ద ఎత్తున కూలీలు నినాదాలు చేశారు ఈ ధర్నాకి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గా ప్రసాద్ మద్దతు తెలియజేసారు. మేట్లకు పారితోషం ?10 ఇవ్వాలని సెల్ ఫోన్లో డేటా చార్జీలు ప్రభుత్వ భరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇచ్చిన ప్రకారం కూలీలు అందరికి 6నెలల పాటు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండు చేసారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ లో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రం మద్దతు తెలియజేసి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పచ్చిమాల శివ జి.దైవాణి తదితరులు నాయకత్వం వహించగా వందలాది మంది ఉపాధి కూలీలు మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

### - హస్తకళల అభివృద్ధి పవన్ కళ్యాణ్ అకాంక్ష : నాదెండ్ల మనోహర్





**విజయవాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) చైర్మన్ గా తిరుపతి జనసేన నేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్యల సమక్షంలో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. సంస్థ ఎండి విశ్వ మనోహరన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహింపచేసి సంస్థ గురించి నూతన చైర్మన్ కు వివరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ హస్తకళల పట్ల ఎంతో మక్కువ కలిగిన తమ అధినేత పవన్ కళ్యాణ్ తనకు ఈ అవకాశం కల్పించటం తన భాధ్యతలను పెంచిందన్నారు. ఎన్ డిఏ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయిడు స్ఫూర్తితో హస్తకళాకారుల ఉన్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. లేపాక్షి ప్రదర్శన శాలలను విస్తరింపచేసి విక్రయాలు పెరిగేలా ప్రయత్నిస్తామన్నారు. కనుమరుగవుతున్న కళలకు జీవం పోసేలా ఆసక్తి కలిగిన యువతకు ప్రత్యేక శిక్షణలు ఏర్పాటు చేసి వారిని కళాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హరి ప్రసాద్ తెలిపారు. లేపాక్షి ఉన్నతికి , ఆర్థిక పురోగమనానికి తనకున్న రెండు సంవత్సరాల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానని పసుపులేటి పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ హరిప్రసాద్ ఏ బాధ్యతలు అప్పగించినా సమర్ధ వంతంగా పనిచేస్తారన్నారు. హస్తకళల పట్ల ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శించే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పసుపులేటి వ్యవహరించి లేపాక్షి ఉన్నతి కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఉన్న హస్తకళలకు దేశ విదేశాలలో ప్రాచుర్యం లభించేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తామన్నారు. హస్తకళలు, చేనేతలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని దానిని అందిపుచ్చుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. పర్యాటక ప్రదేశాలలో లేపాక్షి ప్రదర్శన కేంద్రాలను ఏర్పాటు చేయటం ద్వారా గణనీయమైన ఆదాయం పొందగలమన్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరైన వారిలో విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, తాడేపల్లి గూడెం శాసన సభ్యులు బోలిశెట్టి శ్రీనివాసులు, మాజీ ఎంఎల్ ఎ కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను, ఎపి హెచ్ ఎం ఐడిసి ఛైర్మన్ శ్రీనివాసరావు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయిడు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల డిసిఎంఎస్ ఛైర్మన్ లు బండి రామకృష్ణ, మురళి కృష్ణ, జనసేన గుంటూరు, కృష్ణా, ఎన్ టిఆర్ జిల్లాల అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, బండ్రెడ్డి రామకృష్ణ, అమ్మిశెట్టి వాసు, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాసరావు, కడప టిడిపి నేత హరిప్రసాద్, జనసేన నాయకులు ఘంటా స్వరూప, కీర్తన తదితరులు ఉన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, వీరమహిళలు, లీగల్ సెల్ సభ్యులు, పూర్వపు చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల నేతలు, అభిమానులు హాజరుకాగా, తొలుత ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. లేపాక్షి అధికారులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.

# జెఈఈ అడ్వాన్స్ 2025 జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులతో కాకినాడ వారి 'ఆదిత్య' చారిత్రాత్మక విజయం



**కాకినాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఎమ్. మీసాల జయచంద్ర,ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 169 వ ర్యాంకు,పి.ఆదిత్య అభిషేక్,ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 257వ ర్యాంకు,జి. శ్రీరామ శశాంక్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 281 వ ర్యాంకు,వై. శుభ శ్రీవల్లి ఆత్రేయి,ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 296 వ ర్యాంకు,ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 300 లోపు 4 గురు విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. జెఈఈ అడ్వాన్స్ -2025 5 22 ,16, 24, 27, 41, 65, 128, 256, 281, 296, 372,381, 399, 406, 465, 495..... వంటి జాతీయస్థాయి ర్యాంకులతో ఆదిత్య అత్యుత్తమ ఫలితాలను సాధించింది.చైర్మన్ ఎన్. శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మా పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ కు ఈ ఫలితాలు నిలువటద్దం వంటివి అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయ స్థాయిలో ఆదిత్య మరొక్కసారి విజయపతాకం ఎగురవేసిందని అన్నారు. ఈ సందర్భంగా జెఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,అందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు.మా మీద విశ్వాసంతో చేర్పించిన తల్లిదండ్రుల ఆశలు సఫలీకృతం చేయగలిగామని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఓపెన్ కేటగిరీలలో ఆదిత్య విద్యార్థులు సాధించిన ఆల్ ఇండియా అత్యుత్తమ ర్యాంకులు ఆలిండియాలో అన్ని కేటగిరీల నుండి 100 లోపు 5 గురు, 500 లోపు 15 మంది, 1000 లోపు 25 మంది, 3000 లోపు 62 మంది,5000 లోపు 82 మంది ఆదిత్య విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం,ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్.సుగుణ, కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీ కుమార్, ఐఐటి క్యాంపస్ ప్రిన్సిపాల్ జె.మొయిన, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి.రాఘవరెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ పి. సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర, ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను,ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన వేగుళ్ళ లీలాకృష్ణ



**విజయవాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ 38 వ చైర్మన్ గా కోనసీమ జిల్లా మండపేటకు చెందిన వేగుళ్ళ లీలాక్రిష్ణ సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయం నందు, పదవి భాధ్యతలు చేపట్టారు. అనంతరం చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో నీటి పారుదల అభివృద్ధి సంస్థను ముందుకు నడిపించే భాధ్యతను అప్పగించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. తనపై నమ్మకం తో తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కూటమి ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు లు సహకారంతో సంస్థను విజయపథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తద్వారా రైతులకు కూడా నిస్వార్థంగా సేవ చేసి, రైతు అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ముందుగా చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన వేగుళ్ల లీలా కృష్ణను అభినందిస్తూ,గత కొన్ని సంవత్సరాలుగా లీలా కృష్ణ ప్రజలకు చేసిన సేవలకు మరియు తన కష్టానికి తగిన గుర్తింపు లభించిందుకు సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్మిక మరియు ఫ్యాక్టరీలు శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వర రావు, కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యనారాయణ రావు , మరియు ఇతర నాయకులు ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా భాధ్యతలు చెపట్టినందుకు వేగుళ్ల లీలా కృష్ణను అభినందనలను తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఏ. పి. యస్. ఐ. డి. సి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమ తిరుమల రావు గారు మరియు ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ ల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

● షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా ● కే.ఎస్. జవహర్, చైర్మన్, రాష్ట్ర ఎస్సీ కమిషన్




**విజయవాడ, జూన్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయకమన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా..

### - జాయింట్ కలెక్టర్‌గా ఎస్.ఇలక్కియ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ,జూన్ 2 (వార్తాప్రభ) :** కీలకమైన ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా ఆనందంగా ఉందని.. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. ఎస్.ఇలక్కియ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్‌గా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసినట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇలక్కియ.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన జాయింట్ కలెక్టర్‌కు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూన్ 12 నుండి విద్యార్థులకు ఫైన్ క్వాలిటీ బియ్యంతో మధ్యాహ్న భోజనం - మంత్రి నాదెండ్ల మనోహర్.




**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 2 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం జూన్ 12న రైతన్నను గౌరవించే కార్యక్రమం చేపట్టనున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. సోమవారం ఘంటసాల మండలం కొడాలిలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ తోట కనకదుర్గ ప్రమాణ స్వీకార సభ ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి మనోహర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా 41వేల పాఠశాలలు, నాలుగు వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ఫైన్ క్వాలిటీ బియ్యంతో మధ్యాహ్న భోజనం వడ్డించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు ఒక కోడ్ ఇచ్చి, ఆ కోడ్ వినియోగించి ఆ రైతు పండించిన ధాన్యం వినియోగించే పాఠశాలకు రైతన్నను ఆహ్వానించి సత్కరించటం ద్వారా ప్రతి రైతును గౌరవించే మహోన్నత కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్లు బకాయిలు ఎగ్గొట్టి, రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వైసీపీ ప్రభుత్వం రైతులకు పెట్టిన రూ.1,674 కోట్లు బకాయిలు తీర్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 24 గంటల్లోనే రూ.12,400 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు సేవలు ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళలో రైతులను నానా ఇబ్బంది పెట్టి తమకు అనుకూల మిల్లులకు ధాన్యం చేర్చేందుకు రైతులకు ఇతర జిల్లాల మిల్లులు కేటాయించే వారని గుర్తుచేశారు. తొమ్మిది నెలల వరకూ వైసీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం సొమ్ము ఇవ్వకుండా వేధించిందన్నారు. తాము 24 గంటల్లో ధాన్యం సొమ్ము చెల్లించామన్నారు.రైతులు యాంత్రీకరణ సబ్సిడీలు, డ్రోన్ సబ్సిడీలు వినియోగించుకుని సాగు వ్యయం తగ్గించి దిగుబడులు పెంచుకోవాలని మంత్రి మనోహర్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అమలు చేసిన రేషన్ విధానం ద్వారా ప్రభుత్వానికి రూ.1650 కోట్లు నష్టం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాలు పునఃప్రారంభించి లబ్ధిదారులకు అనువైన విధానం అమలులోకి తెచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వృధాగా వదిలేసిన గిడ్డంగులు వినియోగంలోకి తెస్తామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి పథకం నిధులతో డొంక రోడ్లు అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి 75 ఏళ్ల వయసులో చంద్రబాబు, తమ అధినేత పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లటం కూటమి నాయకుల సమిష్టి బాధ్యత అన్నారు. జూన్ 4వ తేదీ నాటికి వైసీపీ దుష్ట పాలన పీడ విరగడై ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజల తీర్పును గౌరవిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జూన్ 4వ తేదీ ఇళ్ల వద్ద మహిళలు సంక్షేమ పథకాల ముగ్గులు వేయాలని, సాయంత్రం యువత టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాటిస్తున్న కూటమి ధర్మాన్ని పాటిస్తూ అధినేతల ఆలోచనకు అనుగుణంగా కూటమి 15-20 ఏళ్ల పాటు కొనసాగితే రాష్ట్రానికి అద్భుతమైన భవిష్యత్ ఉంటుందన్నారు.

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ..** వైసీపీ ప్రభుత్వం మార్కెట్ యార్డ్ నిధులు దారి మళ్ళించి డొంక రోడ్ల అభివృద్ధి విస్మరించిందన్నారు. మార్కెట్ యార్డ్ గిడ్డంగులు ఖాళీగా వదిలేసి రైతులకు అన్యాయం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అకాల వర్షాల సమయంలో రైతులను నిర్లక్ష్యం చేస్తే, కూటమి ప్రభుత్వంలో తాను ఫోన్ చేసిన వెంటనే రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలో పర్యటించి ధాన్యం మొత్తం కొనుగోలు చేయించారన్నారు. గత ప్రభుత్వంలో ఏ సమస్యపై పోరాటం చేపట్టినా హౌస్ అరెస్టులతో అడ్డుకున్నారని, సామాన్యులకు సైతం స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. వైసీపీ దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై మొదటి నుంచి నిర్భయంగా పోరాడి ప్రజల్లో పిరికితనం పోగొట్టిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణానికి, గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేయటం ద్వారా సగర్వంగా చెప్పుకునే స్థాయిలో అభివృద్ధి జరుగుతోందన్నారు.

**ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ..** రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకున్న ఘనత నాదెండ్ల మనోహర్ కే దక్కిందన్నారు. నామినేటెడ్ పదవుల కేటాయింపు సజావుగా సాగుతోందన్నారు. కూటమి ఐక్యత ఇలాగే కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ నూతన చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, ఏఎంసీ డైరెక్టర్లు నాదెళ్ల వెంకట నరసయ్య, సూదాని నందగోపాల్, కోన రాజశేఖర్, అంకాని మహేంద్ర, చుండూరు రామ కోటేశ్వరరావు, గుత్తి ధనలక్ష్మి, జంజనం కోటేశ్వరమ్మ, కొక్కిలిగడ్డ సరళ కుమారి, కోలపల్లి శ్రీవర్ష, కొమరగిరి నాగిని, కుక్కల కృష్ణకుమారి, ఎం.ప్రసాద్, షేక్ ఇబ్రహీంలతో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్, ఏఎంసీ కార్యదర్శి బండారు హేమ సుందరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిర-ఎవోలు బుచ్చిరాజు, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, దివి, మొవ్వ, గన్నవరం ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, దోనేపూడి శివరామయ్య, గరికపాటి శివశంకర్, కైకలూరు నియోజకవర్గ పీఓసీ, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో-కన్వీనర్ నల్లగోపుల వెంకట చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 117 అర్జీలు

● అర్జీల సత్వర పరిష్కారంతో పాటు నాణ్యతా ప్రధానం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూన్ 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 117 అర్జీలు వచ్చాయని, అర్జీలను సత్వరం పరిష్కరించడం ఎంత ప్రధానమో నాణ్యతతో పరిష్కరించడం అంతకంటే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మొత్తం 117 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ సేవలకు సంబంధించి 40 అర్జీలు, పోలీస్ శాఖకు 16, మునిసిపల్, పట్టణాభివృద్ధికి 15 అర్జీలు వచ్చాయి. పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ విభాగాలకు సంబంధించి ఏడు చొప్పున అర్జీలు రాగా బీసీ కార్పొరేషన్‌కు అయిదు అర్జీలు వచ్చాయి. ఏపీఎస్ఆర్‌టీసీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, గృహ నిర్మాణం, మార్కెటింగ్, సర్వే విభాగాలకు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, సహకారం, ఆరోగ్యం, ఇరిగేషన్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా, డీఆర్‌డీఏ, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రవాణా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్య పరిష్కారం అనేది స్వర్ణాంధ్ర సాకారానికి పునాది కాగలదని, ఈ విషయాన్ని గమనించి అర్జీల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ పోలీస్ కేసుల ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం - ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం వల్ల లబ్ధిదారులకు వీలు కుదిరినప్పుడు సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ప్రజలను వేధించిన అధికారులు, నాయకుల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, అమాయకులపై కాదని స్పష్టం చేశారు. గత ఐదేళ్లు గన్నవరంలో ఎటువంటి అరాచక పాలన సాగిందో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అని గుర్తుచేశారు. తప్పు చేసిన నాయకులకు, అధికారులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశించారు.

# జనసేన పార్టీలో కష్టపడిన వారికి పదవులు

### -ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**విజయవాడ, జూన్ 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కి, ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నేడు విజయవాడలో ప్రమాణస్వీకారం చేసిన మండపేట నియోజకవర్గ ఇన్చార్జ్ వేగుళ్ల లీలాకృష్ణకి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడిన వారికే జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈ పదవుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో కూడా జనసేన పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు, కచ్చితంగా పదవులు లభించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలకి లేని సిద్ధాంతాలు కేవలం జనసేన పార్టీకే ఉన్నాయని తెలిపారు. సిద్ధాంతాలకు కట్టుబడి నాయకులు జనసేన శ్రేణులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ నాయకులు మద్దెల రామకృష్ణ, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, న్యాయవాది కొంపల్లి అరుణ్ కుమార్, కొండవీటి ఈశ్వర్, నాంచారయ్య, పోతిరెడ్డి రమణ, పల్లిశెట్టి తేజ, కొమ్మవరపు భాను ప్రసాద్, రాజా నాయుడు, కమ్మిల రాజేశ్వరి, రుద్ర శేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# మైలవరం లో మహా అన్నదానం



**మైలవరం జూన్ 02,(వార్త ప్రభ ):**స్థానిక లకిరెడ్డి హనిమీ రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం మహా అన్నదానం కార్యక్రమం జరిగింది.కాంప్లెక్స్ వద్ద గత 30 రోజులుగా చలివేంద్రం శిబిరం కొనసాగుతుంది.సోమవారం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక తేజస్విని ఆసుపత్రి వైద్యులు డాక్టర్.సతీష్ బాబు, డాక్టర్. ఇందిరా ప్రియదర్శిని లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు.వేసవిలో ఉచిత చలివేంద్ర శిబిరాన్ని ఏర్పాటు చేసి మజ్జిగ, కూలింగ్ వాటర్ ను అందిస్తూ ప్రజల దాహార్తిని హర్షనీయమన్నారు. ప్రతి ఏడాది ఈ ఉచిత చలివేంద్ర శిబిరం నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో దేవరపల్లి తిరుపతిరెడ్డి, కోట వేణుగోపాల్ రెడ్డి, ఐ నీడ్స్ పుల్లారెడ్డి, ఏ చంద్రం, మల్లికార్జున్ రావు, మల్లికార్జున్ రెడ్డి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు



. **విస్సన్నపేట జూన్ 02,(వార్త ప్రభ )** ఏపీ ప్రభుత్వం చెరువు మట్టిని పంట పొలాలలో పోసుకునేందుకు జీవో జారీ చేయగా ఇరిగేషన్ అధికారులు కళ్ళుగప్పి ఇష్టానుసారంగా చెరువులలో గోతులు తీయడం జరుగుతోందని సర్వత్ర వినిపిస్తుంది. వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలిచేందుకు అణువుగా తవ్వకాలు జరపవలసి ఉండగా ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా అష్ట వక్రంగా మట్టి తవ్వకాల వలన ప్రమాదం ఏర్పడుతుందని పలువురు అనుకుంటున్నారు.

# వర్మి కంపోస్ట్ ఎరువు వ్యవసాయదారులకు చాలా ఉపయోగకరం..



**కోడూరు, జూన్ 2 (వార్త ప్రభ) :**వర్మీ కంపోస్ట్ ఎరువు వ్యవసాయదారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు అన్నారు.కోడూరు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద తయారైన వర్మి కంపోస్టు ఎరువును ఆదివారంఆపికట్ల పోతురాజు అనే రైతుకొనుగోలు చేశారన్నారు. కేజీ 10 చొప్పున నాలుగు క్వింటాళ్ల వర్మీ కంపోస్ట్ ను అమ్మడంజరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి ప్రతిష్ట



**కోడూరు, జూన్ 2 (వార్తా ప్రభ) :**కోడూరు మండలం, జరుగువానిపాలెం గ్రామములోనూతనముగా నిర్మించబడిన దేవస్థానము నందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది.గత మూడు రోజులుగా అలయం వద్ద వేదపండితుల మంత్రో చరణ మధ్య ప్రత్యేక హోమములు నిర్వహించారు. సోమవారం ఉదయం 8.09 గంటలకు శ్రీ గణపతి, దక్షిణామూర్తి, ధ్వజ, శిఖర సహిత ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేశారు.అనంతరం 10 వేల మంది భక్తులకు భారీ అన్నసమారాధన నిర్వహించారు.ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ కమిటీ వారి పర్యవేక్షించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేశ్వరరావు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **జవహర్ నగర్, జూన్, 02:(వార్తా ప్రభ)**

# జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో మెరిసిన ఆగిరిపల్లి మండలం ఆణి ముత్యాలు.



**ఆగిరిపల్లి, జూన్ 02,(వార్త ప్రభ ):** చదువులో అంకిత భావం ఓర్పు పట్టుదలగా ప్రయత్నించాలే గాని అద్భుతమైన విజయాలు సాధించవచ్చునని లోఆగిరిపల్లి మండల విద్యార్థులు నిరూపించారు . అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి, విద్యార్థులు పడిన శ్రమ చేసిన కృషి గురించి తెలుసుకుంటే ఈ మాటలు అక్షర సత్యాలు అంటారు, దాని ఫలితం 2025 జూన్ 2 న విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్ లో అగిరిపల్లి మండలమునకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆల్ ఇండియా 255 మరియు 471 వ ర్యాంక్ లు సాధించారు.ఒకరు ఆగిరిపల్లి వర్తక సంఘం చాంబర్ అధ్యక్షులు మానేపల్లి జగదీశ్వరరావు మనవడు సాయి సుమేద్ మరి ఒకరు మారుమూల గ్రామమైన చొప్పరమెట్ల గ్రామానికి చెందిన కోట మంజునాథ్ .2025 జెఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఆలిండియా 255మరియు 471ర్యాంకు సాధించారు. ఆగిరిపల్లి గ్రామంలోని మానేపల్లి కృష్ణనాథ్ మరియు సునీత దంపతుల కుమారుడు సాయి సుమేద్ బెంగళూరులోని నారాయణ కాలేజీలో విద్యను అభ్యసించి 255 వ ర్యాంకు సాధించగా ఆగిరిపల్లి మండలం చొప్పరమట్ల గ్రామానికి చెందిన కోట రవి , నాగపూర్ణిమ దంపతుల కుమారుడు కోట మంజునాథ్ 10వ తరగతి జవహర్ నవోదయ స్కూల్లో చదివి 447/500 మార్కులు సాధించాడు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# బొమ్ములూరులో వికసిత కృషి సంకల్ప అభియాన్ చైతన్య సదస్సు

**హనుమాన్ జంక్షన్, జూన్ 2(వార్తాప్రభ)** బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో సోమవారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం 700 జిల్లాల్లో శాస్త్రీయ బృందాల భాగస్వామ్యంతో కోటిన్నర మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా నూతన సాంకేతిక మరియు ప్రభుత్వ పథకాలపై సమాచారం ఇచ్చే నిమిత్తం మండలంలోని ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో "వికసిత కృషి సంకల్ప అభియాన్" సదస్సును నిర్వహించారు.ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ , డాక్టర్ డి.సుధారాణి సస్య పోషణ, సస్యరక్షణ , సాంకేతిక పరిజ్ఞానం అవసరం గురించి వివరించారు.బాపులపాడు మండల వ్యవసాయాధికారి జొన్నలగడ్డ భవానీ ,తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరీ సాయి కళ్యాణి , రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్,



బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, బొమ్ములూరు సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. పార్ధసారధి, మండల తెలుగు రైతు నాయకులు తుమ్మల బ్రహ్మాజీరావు, కొల్లి వెంకట లక్ష్మీనారాయణ, పుసులూరి లక్ష్మీనారాయణ, కొల్లి సత్య నారాయణ, వేగే కృష్ణా రావు,హార్టికల్చర్ అధికారి ఇ.హరిచంద్, డాక్టర్ వి.మంజువాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ వారు డ్రోన్ ఆపరేషన్ డెమో నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పై కె. పార్ధసారథి కూలంకషంగా వివరించారు.

# ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన నేత రిషి యాదవ్



**కూకట్ పల్లి, జూన్ 2(వార్తాప్రభ):**కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం కూకట్ పల్లి లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శాలువతో సన్మానించి హరీష్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ యువజన నాయకులు రిషి యాదవ్ మాట్లాడుతూ భగవంతుని దీవెనలతో సేవా తత్పరులు అయ్యిన ముత్తు యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.

# తుమ్మిడి పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...



**కృత్తివెన్ను జూన్ 02,(వార్త ప్రభ ):**కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వవిద్యార్థులు 17 ఏళ్ల అనంతరం ఒకచోటిక చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గత జీవితాన్ని తలచుకుంటూ గురువుల పట్ల కృతజ్ఞతతో పాటు పాత మిత్రులను పలకరించుకున్న ఈ కార్యక్రమం ఆనందంగా సాగింది.పాఠశాలలో చదువుకున్న రోజుల జ్ఞాపకాలను పునఃస్మరించుకుంటూ ఒకరికొకరు అనుభవాలను పంచుకుంటూ మళ్లీ విద్యార్థులై మారిపోయారు. అప్పట్లో తమకు బోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి పూలమాలలతో సన్మానించారు. గురువుల ఆశీర్వాదాలు తీసుకుని అందరూ సంతోషంగా గడిపారు.పూర్వవిద్యార్థులలో కొంతమంది వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలుగా స్థిరపడి ఉండగా, మరికొంతమంది ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు పొందారు. ఈ కలయిక ద్వారా పాత అనుబంధాలను పునరుద్ధరించుకోవడమే కాక, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తమ పాఠశాల కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఆసక్తి చూపారు. అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎం.ఈ. ఓ. కార్యాలయం కు కూలింగ్ వాటర్ పిల్టర్ బహూకరణ

**పెనుగంచిప్రోలు, జూన్ 2( వార్త ప్రభ))** పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆవుల రాంబాబు సొంతంగా తొమ్మిది వేల రూపాయలు విలువచేసే వోల్టాస్ కూలింగ్ వాటర్ ఫిల్టర్ ను ఎంఈఓ కార్యాలయం కు సోమవారం అందజేయడం జరిగింది,అనంతరం దీనిని ఎం ఈ ఓ రవీంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పి ఆర్ టి యు నాయకులు షేక్ నజీర్ మరియు ఎం ఆర్ సి జే. చిన్న గోపాల రావు, డి. బాబు, సి హెచ్ సాంబశివరావు, డేటా ఎం ట్రీ ఆపరేటర్ చందు కుమార్, ఎం ఐ ఎస్ గింజు పల్లి నరేష్, మేనేజర్ పోల్లే పల్లి, శేషగిరి, ఐ ఆర్జీలు శివ పార్వతి, లీల, ఈశ్వరమ్మా తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించిన నక్క బాబురావు



**పెనుగంచిప్రోలు, జూన్ 2( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన నక్క బాబురావు, గతం లో పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామం లో జిల్లా పరిషత్ ప్రద మిక పాఠశాల లో ప్రధానోపాధ్య యు దుగా పని చేసి అందరి మన్ననలు పొందారు, అలాగే ముళ్లపాడు గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాల లో కూడ పనిచేశారు. అక్కడ నుండి పెనుగంచిప్రోలు బాలికల పాఠశాల కు రావడం తో బాబురావు మాస్టర్..కీ ఈ మండలం లో మంచి పేరుంది పాఠశాల అభివృద్ధి లో రాజి లేకుండా పనిచేసే మనస్సు ఈ యనది అని పలువురు చెప్పు కుంటున్నారు, ప్రస్తుతం బాలికల ఈ పాఠశాల సమస్యల తో కొట్టుమిటాడుతుందని, ఈ పాఠశాల అభివృద్ధి చేసే ప్రధానోపాధ్య యు డు ని ప్రభుత్వం నియమించడం అభినందనీ యమని పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు బాబురావు కు అభినందనలు తెలుపుతున్నారు..



ఇస్మాల్ ఖాన్ గూడ లో అచ్చిని నరసింహ దిశ దినకర్మకు హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడ్పడుతాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి శ్రీనివాస్, మహేష్, బాలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.**కీసర, జూన్, 02:(వార్తా ప్రభ)**



ఉయ్యూరు లో వీరమ్మ తల్లి వారసులు యాదవ పెద్దలు స్వర్గీయ పెద్దిబోయిన సోమరాజు సతీమణి మరియు పెద్దిబోయిన శ్రీనివాస్ గారి మాతృమూర్తి పెద్దిబోయిన అనసూయమ్మ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పిస్తున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు **వార్తా ప్రభ, ఉయ్యూరు**

# పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన మున్సిపల్ చైర్మన్



**తిరువూరు,జూన్ 02,(వార్త ప్రభ ):** తిరువూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బలపరీక్షలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మరియు పదిమంది కార్పొరేటర్ల మద్దతుతో కొలికపోగు నిర్మల విజయం సాధించటంతో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ బాధ్యతలను ఆమె చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ చాంబర్ లో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లు ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు.

# ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిణి గా రమాదేవి బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, జూన్ 02,(వార్త ప్రభ ):**బందర్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిణి గా కొల్లూరు రమాదేవి నియమితులయ్యారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాధారణ బదిలీ లకు అనుమతి ఇచ్చిన సందర్భంగా పౌర గ్రంథాలయ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ లో గ్రేడ్ 1 గ్రంథ పాలకుల బదిలీ లు నిర్వహించినారు.ఇందులో భాగంగా కొల్లూరు రమాదేవి ని ఠాగూర్ స్మారక గ్రంథాలయం విజయవాడకు బదిలీ చేసినందున వారు ఈ రోజు గ్రంథాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

# రేషన్ షాపులను ప్రారంభించిన కూటమి నాయకులు...

**పెనుగంచిప్రోలు, జూన్ 2( వార్త ప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదేండ్ల మనోహర్ సూచనలు మేరకు రాష్ట్ర ప్రజలకు రేషన్ బియ్యం మరియు సరుకుల పంపిణీ కొరకు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపు లు ప్రారంభంకానున్నాయి,అందులో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామంలో రేషన్ షాపులను కూటమి నాయకులు తో రేషన్ షాపులను ప్రారంబించడం జరిగింది,ఈ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షులు చింతల. సీతారామయ్య, ఆలయ మాజీ చైర్మన్ కాకాని. శ్రీనివాసరరావు,మాజీ జెడ్ పిటిసి గజ్జి కృష్ణ మూర్తి. లగడపాటి, ప్రవీణ్, కర్ల నాగేశ్వర రావు,జనసేన నాయకుడుతునికి పాటి శివ, బిజెపి నాయకులు కల్లూరి. శ్రీ వాణి, తదితరులు పాల్గొన్నారు..



# మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జవహర్ నగర్, జూన్ 02:(వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్స్, యువ నాయకులు భార్గవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

